


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 208 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ ఆదివారం 25 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# సిఐల బదిలీ నిలుపుదల వెనుక మర్మమేమిటి?




## –నేతల శరణు చొచ్చిన ఖాకీలు
## – పోస్టింగ్ ల కోసం నేతల చుట్టు చక్కర్లు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో ఇటీవల జరిగిన పలువురు పోలీసు ఇన్స్ పెక్టర్ల బదిలీలు నిలుపుదల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. నిజామాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీస్ కమిషనర్ రాజీ లేకుండా పని చేస్తుంటే కింది స్థాయి అధికారులు మాత్రం నాయకుల కనుసన్నుల్లో పని చేయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయంలో నియమితులైన సిఐలు అధికంగా ఆధాయం వచ్చే సర్కిళ్ళలో లేదా ఎస్ హెచ్ వోలుగా పని చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పైరవీలకు తావు లేకుండా మంచి అధికారులకు పోస్టింగ్ ఇవ్వడంతో గత 8 నెలలుగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయి. కానీ నిజామాబాద్ జిల్లాలో కొందరు పోలీసు అధికారులకు సంబంధం లేకుండా నేతల ద్వారా పోస్టింగ్ తెచ్చుకోవడం ద్వారా ఈ తతంగానికి తెర లేసింది. నిజామాబాద్ సబ్ డివిజన్ కు చెందిన ఒక సిఐ ముందుగా స్థానిక ఎమ్మెల్యే ద్వారా పోస్టింగ్ తెచ్చుకోవడం పోలీసు బాసుకు ఆగ్రహాన్ని తెప్పించింది. అదే విధంగా సదరు సిఐ వ్యవహార శైలిపై ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. తన సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన కానిస్టేబుళ్ళు కూడా సిఐని లెక్క చేయని పరిస్థితి తలెత్తింది. తాను సెలవులో వెళ్లాలనుకున్నా చివరి నిమిషంలో ప్రజాప్రతినిధి వద్దకు వెళ్లి తన బాధను వెళ్లగక్కున్నాడు. ఆయన అభయహస్తంతో పదవిలో కొనసాగుతున్న సదరు సారు ఇటీవల తన పరిధిలోని పోలీస్ స్టేషన్ లో పోలీసు బాసుకు, సదరు ప్రజాప్రతినిధికి మధ్య వార్ కు కారకుడయ్యాడన్న విమర్శలున్నాయి. జిల్లాలో తొలుత ఆర్మూర్, డిచ్ పల్లి సిఐల బదిలీ వ్యవహారం పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. పోలీసు అధికారులకు సంబంధం లేకుండా స్థానిక లీడర్లతో పోస్టింగ్ లు తెచ్చుకోవడంలో అవి రద్దయ్యాయి. దాని తర్వాత ఈ నెల రెండవ వారంలో నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఏడుగురు సిఐలు బదిలీ అయ్యారు. దాదాపు మూడు డివిజన్ లకు చెందిన అధికారులున్నారు. అందులో కొందరు ముదుర్లు కాగా మరికొందరు పైరవీకారుల అండతో పోస్టింగ్ ల కోసం రాజకీయ నేతలను శరణు జొచ్చారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఒక ప్రజాప్రతినిధి తనయుడి వద్ద పైరవీ చేసుకుని కొందరు సిఐలు పోస్టింగ్ లు తెచ్చుకోవడంతో వాటిని నిలిపివేశారు. ఉన్నఫళంగా ఏడుగురు సిఐలు రిలీవ్ కావాల్సిన చోట ఏకంగా ట్రాన్స్ ఫర్ లు నిలిచిపోయాయి. ఎక్కడి వారు అక్కడే పని చేయాలని ఉత్తర్వులు రావడం కలకలం రేపింది. నిజామాబాద్ జిల్లాలో సిఐలు, ఎస్సైల పోస్టింగ్ లు ఎవరు ఇస్తారో, ఎవరు ఆపుతారో తెలియక సతమతమౌతున్నారు. ఇదే విషయం పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతుంది. పోలీసు కమిషనరేట్ పరిధిలో పోస్టింగ్ ల కోసం పోలీసు బాసులను సంప్రదించాలా లేక నేతలను సంప్రదించాలా సంప్రదిస్తే ఎవరికి కోపం వస్తుందో, ఒప్పుకుంటారో తెలియక పోలీసు అధికారులు సైలెన్స్ గా ఉన్నారు. నిజామాబాద్ లో డ్యూటీ అంటేనే తాము చేయలేమని కొందరు అంటుంటే మరికొందరు మాత్రం ఇక్కడే పోస్టింగ్ చేస్తామని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

### నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ..



**అక్షర విజేత మాదాపూర్** ప్రముఖ సినీ నటుడు నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌ను శనివారం కూల్చివేశారు. ఈ కూల్చివేతలపై నాగార్జున హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. తుమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలోని ఆక్రమణలు సిబ్బంది కూల్చివేశారన్నారు. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారని తెలిపారు.

తుమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ సైతం ఒకటని, చెరువులోని ఎల్‌టీఎఫ్‌లో ఎకరా 12 గంటల్లో ఎన్ కన్వెన్షన్‌లో నిర్మించారన్నారు. బఫర్ జోన్‌లోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్ నిర్మించారని.. ఎన్ కన్వెన్షన్‌కు జీహెచ్‌ఎంసీ నుంచి నిర్మాణ అనుమతులు లేవని తెలిపారు. బీఆర్‌ఎస్ కింద అనుమతుల కోసం ఎన్ కన్వెన్షన్ యత్నించిందని.. సంబంధిత అధికారులు బీఆర్‌ఎస్ అనుమతించలేదన్నారు. ఇదిలా ఉండగా.. ఎన్ కన్వెన్షన్ శనివారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేగా.. దీనిపై నాగార్జున హైకోర్టును ఆశ్రయించారు.

తమకు కూల్చివేతకు ముందు కనీసం నోటీసులు సైతం ఇవ్వలేదని.. ఒకవైపు కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలా అర్థాంతరంగా కూల్చివేయడం సరికాదన్నారు. దీనిపై హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ టీ వినోద్‌కుమార్ విచారణ చేపట్టి.. కూల్చివేత ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్ పూర్తి కూల్చివేశారు.

## తెలంగాణ 14 జిల్లాల్లో భారీ వర్షాలు..

### హెచ్చరించిన ఐఎండీ



**అక్షర విజేత తెలంగాణ** తెలంగాణలో రాగల రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వనపర్తి, నారాయణపేటలో పలుచోట్ల గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది.

## రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్టు..
## మండిపడ్డ హరీశ్‌రావు



**అక్షర విజేత తెలంగాణ** బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ వైద్య రంగం ఉన్నత శిఖరాలకు చేరిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనేక విప్లవాత్మక పథకాలకు, తెలంగాణ రాష్ట్రం శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. నిర్దిష్టమైన ప్రణాళిక, పటిష్టమైన చర్యలతో వైద్యరంగంలో అట్టడుగున ఉన్న తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిందని హరీశ్‌రావు అన్నారు. కానీ ఈ తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో వైద్య, ఆరోగ్య రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు.
కాంగ్రెస్ పాలన పుణ్యమా అని మళ్లీ.. "నేను రాను బిడ్డ సర్కారు దవాఖానానకు" అనే రోజులు పునరావృతం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారిందని హరీశ్‌రావు అన్నారు. బీ ఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పటల్స్ ఘనతను చాటేలా వార్తలు వస్తే, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల అధ్వాన్న పరిస్థితుల గురించి రోజూ వార్తలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "పడకేసిన ప్రజారోగ్యం, రోగుల మందులు ఎలుకల పాలు, కుర్చీలోనే గర్భిణీ డెలివరీ, ఒకే బెడ్ పై ముగ్గురికి ట్రీట్మెంట్" ఇవన్నీ ఈ ఒక్క రోజు పత్రికల్లో వైద్య ఆరోగ్యశాఖపై నిర్వాకంపై వచ్చిన వార్తా కథనాలు అని ప్రస్తావించారు. ప్రజారోగ్య సంరక్షణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని తెలిపారు. వానాకాలం వస్తున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఆస్పత్రుల సన్నద్ధతపై సమీక్షలు నిర్వహించకపోవడం పారిశుధ్యాన్ని పట్టించు కోకపోవడం వల్ల మలేరియా, డెంగీ లాంటి సీజనల్ రోగాలు విజృంభిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. పల్లె, పట్టణం అని తేడా లేకుండా వైరల్ ఫీవర్లతో ప్రతి ఇద్దరిలో ఒకరు బాధపడుతున్నారని.. ఆస్పత్రుల్లో పడకలు దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గడచిన నెలన్నర కాలంలో 5246 డెంగీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 36% డెంగీ కేసులు అధికంగా నమోద య్యాయని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయని అన్నారు. జ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్టు? అని మండిపడ్డారు. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలని ఊదరగొట్టిన కాంగ్రెస్ పార్టీ ఇపుడు ఏమని సమాధానం చెబుతుందని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వైద్య ఆరోగ్యశాఖపై అత్యవసర సమీక్ష నిర్వహించాలని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

# ఇరిగేషన్ శాఖ వారు మొద్దు నిద్రను వీడి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి



**అక్షర విజేత :నర్సింహులపేట** దళితుల అభ్యున్నతి కొరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులు ఆర్థికంగా పరిపుష్టి కలిగి ఉండాలనే ఆకాంక్షతో 2001 సంవత్సరంలో నర్సింహులపేట మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు భూమి కొనుగోలు పథకం (ఎల్. పి. ఎస్) ద్వారా నర్సింహులపేట మండల కేంద్రంలో పట్టా భూమి కలిగినటువంటి ఇద్దరు రైతుల వద్ద నుండి 33ఎకరాల 32 గుంటలు భూమి కొనుగోలు చేసి 33 దళిత కుటుంబాలకు 2001 లో,13 వ.విడత మహిళా జన్మభూమి కార్యక్రమంలో నర్సింహులపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేయడం జరిగింది..... 2004లో తర్వాత వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అదే ఒరవడి కొనసాగిస్తున్న తరుణంలో ఎస్సీ కార్పొరేషన్ వరంగల్ శాఖ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేసినటువంటి భూమికి సరైన నీటిపారుదల సౌకర్యం లేదని ఎస్సీ కార్పొరేషన్ వారు గ్రహించిప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం రాజశేఖర్ రెడ్డి, అట్టి భూమికి కావలసిన నీటి వసతిని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు, ఎస్సీ కార్పొరేషన్ వారు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు స్పందించిన ప్రభుత్వం 24 లక్షల వ్యయంతో చిన్న తరహా కుంట నిర్మాణం చేపట్టాలని టెండర్లు పిలవడం జరిగింది టెండర్ దక్కించుకున్న వ్యక్తి వెంటనే నిర్మాణ పనులు చేపట్టి తిర్మాలొద్ది కుంట నిర్మించడం జరిగింది అంతవరకు సమంజసంగానే ఉన్నది అసలు కథ ఇక్కడే మలుపు తిరిగింది. ఇంజనీర్ల అవగాహన రాహిత్యముకు నిదర్శనంగా నీటి సరఫరా కొరకు మిట్ట ప్రదేశంలో తూము నిర్మించి పల్లపు ప్రాంతంలో మత్తడి నిర్మించారు వర్షాకాలం వచ్చిందంటే వరద వచ్చి కుంటలోకి చేరుకోగానే తూములోకి చుక్క నీరు రాకుండానే మత్తడిపోస్తుంది సదరు భూమి కలిగిన వ్యక్తులు వ్యవసాయం చేసుకుందామంటే నీరు లేక భూమిని అలాగే వదిలి వేయడం వలన బీడు భూములుగా తయారైనవి. దీనికి తోడు కుంట నిర్మాణం నుండి ఇప్పటివరకు నీటిపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన మత్తడికి పగుళ్లు పెద్ద పెద్ద బుంగలు ఏర్పడి నీరంతా వృధాగా పోతుంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మత్తడికి మరమ్మతులు చేయవలసిందిగా విన్నవించుకున్న పట్టించుకునే నాథుడే లేడు నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తూములో ముళ్ళపొదలు పిచ్చి మొక్కలు మొలిచి నిరుపయోగంగా మారింది తత్ఫలితంగా అట్టి భూములన్నీ బీడు భూములుగా మారడం వలన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చిందని తమ గోడు వెల్లపుచ్చుకుంటున్నారు, ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కుంట యొక్క మరమతులు చేపట్టి ఎస్సీ కార్పొరేషన్ భూములు కాపాడాలని కోరుకుంటున్నారు.

### నీటిపారుదల శాఖలో అధికారి తీరేవేరు. గత 15 సంవత్సరాలుగా ఇక్కడే తిష్ట

**రైతు కొండ్రెడ్డి నారాయణరెడ్డి వివరణ**



నర్సింహులపేట గ్రామ శివారు చిత్తుకుంట తూముకు, గత నాలుగు సంవత్సరాల క్రితం భారీ వర్షాలు వచ్చిన కారణంగా తూములో ఉన్నటువంటి దుంగ ఊడిపోయి వర్షాకాలం వచ్చిందంటే నీరంతా వృధాగా క్రిందకు పోతుందని కుంట కింద సాగు చేసుకునే రైతులందరూ సంబంధిత శాఖ ఏఈ కి ఎన్నోసార్లు ఫోన్ ద్వారా సంప్రదించి తూముకు ఇనుప సెట్టరు ఏర్పాటు చేయాలని విన్నవించుకున్న సదరు అధికారి నిర్లక్ష్య ధోరణిలో అతని స్టైల్ లో మా డిపార్ట్మెంట్ వద్ద డబ్బులు లేవు మేముఏమి చేయలేము మీరే మరమతులు చేసుకోవాలని సూచిస్తున్నాడు కావున ఇరిగేషన్ ఈ.ఈ మరియు డి. ఈ స్పందించి సెట్టరు నిర్మించాలని రైతులు కోరుకుంటున్నారు

# ఆడుదాం ఆంధ్రా అంటూ వందకోట్లు అడ్డంగా మేసేశారు ప్రత్తిపాటి పుల్లారావు

### -చిలకలూరిపేటలో క్యారమ్స్ టోర్నమెంట్ ప్రారంభించిన ప్రత్తిపాటి పుల్లారావు



**అక్షర విజేత చిలకలూరిపేట** అయిదేళ్ల వైకాపా పాలనలో క్రీడలకు ఎలాంటి ప్రాధాన్యం దక్కిందో చెప్పడానికి ఆడుదాం ఆంధ్రా అక్రమాలు ఒక్కటి చాలన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఎన్నికలకు కొద్దిరోజుల ముందు హడావుడిగా రూ. 150కోట్లతో నిర్వహించిన పోటీల్లో రూ. 100 కొట్టేశారంటే వాళ్ల నిజరూపాలేంటో అర్థం చేసుకోవచ్చన్నారు.

ఇక మొత్తం అయిదేళ్ల అక్రమాల లెక్క తీస్తే ఏ స్థాయిలో ఉంటుందో కూడా ఊహించలేమని ఎద్దే వా చేశారు ప్రత్తిపాటి. శనివారం చిలకలూరిపేట సీఆర్ క్లబ్ లో శ్రీ గిరిరాజు కృష్ణమూర్తి మెమోరియల్ ఆంధ్ర స్టేట్ సెకండ్ ర్యాంకింగ్ క్యారమ్స్ టోర్నమెంట్ ను ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. క్యారమ్స్ పట్ల ఆసక్తి కలిగిన వారంతా ఈ టోర్నమెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రీడా రంగంలోని అవకాశాలను ఔత్సాహిక క్రీడాకారులు అందిపుచ్చుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి క్రీడరంగం, క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా బ్రాండ్ ఏపీకి మంచి ప్రచారం తీసుకుని రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనగా చెప్పారు. అయిదేళ్ల వైకాపా పాలనలో దీనికి పూర్తి విరుద్ధమైన రీతిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వేధించి, అవమానించి ఆటల నుంచి తప్పుకునేలా, పక్క రాష్ట్రాలకు తరలిపోయేలా చేశారనని ఆవేదన వ్యక్తం చేశారు. జట్లులో స్థానాలు, స్పోర్ట్స్ సర్టిఫికేట్లు, స్పోర్ట్స్ కోటాలో అవకాశాలను కూడా అమ్ముకున్నారన్నారు. ఇప్పుడు ఆటలకు తిరిగి ప్రాధాన్యంతో పాటు జరిగిన అక్రమాలపై నిగ్గుతేల్చే పనిలోనే తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ని సన్మానించిన జర్నలిస్టులు



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కి చెందిన సియాసత్ ఎడిటర్ అమీర్ అలీఖాన్ ను ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర సియాసత్ రిపోర్టర్లు శనివారం ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ ఇలియస్ అహ్మద్ పాల్గొని ఎమ్మెల్సీ కి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ లక్ష్యాలకు దాతల సహకారం తోడైతే ఎంతో అభివృద్ధి: ఎమ్మెల్యే ప్రత్తిపాట

### -గొట్టిపాడు రక్షణ కాలనీలో నూతన బస్ షెల్టర్ ప్రారంభించిన ప్రత్తిపాటి



**అక్షర విజేత గొట్టిపాడు** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆ కృషి దాతల సహకారం కూడా తోడయితే అద్భుతాలు చేయవచ్చన్నారు. ఊరి నుంచి ఎదిగిరిన శ్రీమంతులు, స్థితిమంతులు, ప్రవాసాంధ్రులు ఆ దిశగా ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడు రక్షణ కాలనీలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నూతన బస్ షెల్టర్ ను శనివారం ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. పాస్టర్ కృపా లావణ్య సౌజన్యంతో బస్ షెల్టర్ ను నిర్మించారు. అనంతరం మాట్లాడిన ఆయన ప్రతిఊరిలో కలిగివారు కాస్తంత ఇలా ఆలోచిస్తే పల్లెలు కొత్తరూపు సంతరించుకోవడానికి ఎంతోకాలం పట్టదన్నారు. త్వరలో ప్రారంభం కానున్న జన్మభూమి-2లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశాన్ని కూడా ప్రముఖంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని నిర్ణయించారన్నారు. తమవారి జ్ఞాపకాలను గ్రామాల అభివృద్ధి చిహ్నాల్లో చూసుకునే అరుదైన, అద్భుతమైన అవకాశాన్ని ఆర్థికంగా ఉన్నతవర్గాల వారు ఉపయోగించుకోవాలని విజ్ఞ ప్తి చేశారు.

# కోహెడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి. అభిలాష్



**అక్షర విజేత సిద్దిపేట** కోహెడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బి. అభిలాష్ పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం శనివారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.ని కలసి పూల మొక్కను అందజేశారు.

ఈ కార్యక్రమంలో అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు.

నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

### -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం వికారాబాద్ మున్సిపల్ లోని వివిధ వార్డులకు సంబందించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను (ముఖ్యమంత్రి సహాయనిధి)ద్వారా లబ్ధిదారులకి వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ. సుధాకర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా 37 చెక్కులు (సుమారు 10 లక్షలు) రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇవ్వడం జరిగింది.నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ గడ్డం.ప్రసాద్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జైదుపల్లి మురళి, రెడ్యానాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దొడ్ల బుచ్చయ్య, వసంత్ కుమార్, సంతోష్, పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ లో మహిళ ప్రసవం



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని తక్కడ్ పల్లి గ్రామానికి చెందిన గర్భిణీ అశ్విని బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రి నుండి 108 అంబులెన్స్ లో బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో అంబులెన్స్ లో ప్రసవించింది. ఈ సందర్భంగా అంబులెన్స్ సిబ్బంది మాట్లాడుతూ తల్లి,బిడ్డ ఇద్దరూ సురక్షితంగా ఉన్నారని తెలిపారు. అనంతరం బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లామన్నారు. ఇందులో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అనిల్, అంబులెన్స్ డ్రైవర్ కాశీనాథ్, అంగన్వాడి టీచర్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేత



**అక్షర విజేత కల్వకుర్తి** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పోలే చెన్నమ్మ శుక్రవారం అనారోగ్యాలతో మరణించడం జరిగింది.ఈ విషయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకురాల అశోక్ గౌడ్ ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు తెలియజేయడం జరిగింది.వెంటనే స్పందించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ తమ ట్రస్టు ద్వారా తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి ముకురాల అశోక్ గౌడ్ ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య,హరి కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుబ్బ మైసయ్య,దుబ్బ చెన్నయ్య, చంద్రశేఖర్ రెడ్డి, మండల కృష్ణయ్య,కావాలి కృష్ణయ్య, మోకురాల ఆంజనేయ గౌడ్,ఫోటోల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి



**అక్షర విజేత సిద్దిపేట** : రోడ్డు ప్రమాదాలనివారణ చర్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం వల్ల తరచుగా యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపినారు. హెచ్ కె ఆర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అధికారుల సమన్వయంతో థర్మో ప్లాస్టిక్ పెయింట్స్, హజ్డాడ్ మార్కర్, రేడియం స్టెడ్స్, బ్రింగ్ లెటర్స్, సైనింగ్ బోర్డ్స్,వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

మరియు ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలు పడి నాయని వాటిని పూడ్చడం జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్ కు వచ్చే అప్రోచ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామన్నారు.రాజీవ్ రహదారిపై ఇతర రోడ్లలో కార్నర్స్ వద్ద చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడం వలన దగ్గరికి వచ్చే వరకు వాహనాలు వచ్చేవి కనబడుట లేదు అందువలన పెరిగిన కొమ్మలను తీసివేయడం మొదలైన పనులు చేపడతామని తెలిపారు. స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగ నియంత్రణ చర్యలు చేపడతామని తరచుగా వాహనాలు తనిఖీ చేయు మద్యం సేవించిన వారికి అతి వేగంగా వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపినారు.

వేగ నియంత్రణ గురించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి వాహన దారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనను పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించవచ్చని సూచించారు. రాజీవ్ రహదారి మరియు ఇతర స్టేట్ హైవేలపై రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సీఎం సోదరుడు కొండల్ రెడ్డి ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు!

**పులిమామిడి నవీన్ గుప్తా.!!**



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డిని ఘనంగా శాలువతో సన్మానించారు అనంతరం శివంపేట మండలంలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, బండారి గంగాధర్, సురేందర్, వారాల గణేష్, శివంపేట మండలమాజీకోఆప్షన్ సభ్యులు దావుద్, నాగరాజు, వర్రె మల్లేష్ యాదవ్, ప్రభులింగం గౌడ్, ఆంజనేయులు, తదితరులు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను

**-ఉపాధ్యాయులు అంటే భయము భక్తి ఉండాలి.**

**-కుటుంబ సమస్యలను చదువుతో ముడి పెట్టవద్దు.**

**-అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి.**

**-చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు.**

**-గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు.**

**-నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది.**

**-సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి.**



**అక్షర విజేత సిద్దిపేట :** సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా శనివారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకం మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుంది. ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలి, సమయము దొరికినప్పుడల్లా మంచి మంచి మహానుభావుల చరిత్ర చదువుతూ ఉండాలి, కుటుంబంలో ఒక మహిళా చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుంది. ఈ రోజులలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను గౌరవిస్తూ ఉండాలి.

తలదించుకొని చదివి తలెత్తుకుని బతకాలి, సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ స్టేటస్ లలో,మీకు మీ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురికావద్దు. అవసరం మేరకే సోషల్ మీడియాను వాడుకోవాలి, ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం, ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి, ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలి, ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణము వ్యక్తిత్వం చాలా ముఖ్యం, ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలి, కుటుంబ సమస్యలను చదువుతూ ముడి పెట్టవద్దు, ఉపాధ్యాయులు గురువులు అంటే భయం భక్తి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్డ్ సాధిస్తారు.

ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యం, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ, మీ బంధువులు కానీ, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ తిరుపతి, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి

**-రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.**

**-ఒక రోడ్డు ప్రమాదంతో ఆ కుటుంబం అంతా చిన్నాభిన్నమవుతుంది.**

**-మరణం లేని కారణం ఒక్క రోడ్డు ప్రమాదం మాత్రమే.**

**-రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి.**

**-మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి.**

**-నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలి.**





**అక్షర విజేత సిద్దిపేట** ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం శనివారం రోజు సిద్దిపేట పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా వాహన తనిఖీలలో 11 రకాల ట్రాఫిక్ వైలేషన్ చేసిన వాహనదారులపై 82 కేసులు నమోదు చేయడం జరిగింది.

నమోదు చేసిన కేసుల వివరాలు.విత్ఔట్ డ్రైవింగ్ లైసెన్స్ 36 విత్ఔట్ డాక్యుమెంట్స్ 13 ఇరెగ్యులర్ నెంబర్ ప్లేట్స్ మరియు నెంబర్ ప్లేట్ లేకుండా 22 విత్ఔట్ ఇన్సూరెన్స్ 05

ట్రిబుల్ రైడింగ్02 మైనర్ డ్రైవింగ్02 విత్ఔట్ రిజిస్ట్రేషన్ 01

రాంగ్ సైడ్ డ్రైవింగ్/01తల్లిదండ్రులు వాహన యజమానులు సరదాల గురించి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోతుందని తెలిపారు.

సరదా ఎప్పుడు కూడా విషాదంగా మిగల వద్దన్నారు ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు,

మరియు మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని ట్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.

మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, మరియు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐలు ఉమేష్, సదాశివరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లిలో కూరగాయల మార్కెట్ కు వేలంపాట

**-రూ. 35,500 లకు వేలం పాటను దక్కించుకున్న నిమ్మల సారయ్య**



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం కూరగాయల మార్కెట్ ను నిర్వహించేందుకు తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న విశేష కృషి చేశారు. అనతి కాలంలోనే అభివృద్ధి చెందిన మొగుళ్ళపల్లిలో నిర్వహించే కూరగాయల మార్కెట్ సంతకు వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో 17 మంది పాల్గొనగా..మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన నిమ్మల సారయ్య రూ.35,500 లకు వేలంపాటను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిమ్మల సారయ్య మాట్లాడారు. సంతకు వచ్చే వ్యాపారవేత్తలు, స్థానిక వ్యాపారులు, ప్రజలందరూ పూర్తి స్థాయిలో సహకరించి కూరగాయల మార్కెట్ అభివృద్ధికి తోడ్పాటు నందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి సునీత, పంచాయతీ సెక్రెటరీ నరేష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివంపేటలో ఘనంగా పబ్బ ఆరాధ్య జన్మదిన వేడుకలు.!!

అక్షర విజేత, శివంపేట. శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా కూతురు పబ్బా ఆరాధ్య జన్మదినం సందర్భంగా, పబ్బ మహేష్ గుప్తాయువసేన ఆధ్వర్యంలో గ్రామంలోనివివిధ దేవాలయాలలో ఆరాధ్య జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం మండల కేంద్రంలోని శివంపేటలోఅంగన్వాడి కేంద్రంలోని విద్యార్థిని విద్యార్థులకు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు కుర్చీలు పంపిణీ చేశారు. అనంతరం పీఎంజియువసేన సభ్యులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు మరియు తాజా మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.




# జిల్లాలోని ప్రాజెక్టు లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్



అక్షర విజేత జోగులాంబ గద్వాల్ ప్రతినిధి. జిల్లాలోని ప్రాజెక్టులను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. శనివారం జూరాల ప్రాజెక్టుతో పాటు గుడ్డెందొడ్డి రిజర్వాయర్, గట్టు లిఫ్ట్ ఇరిగేషన్, పంప్ హౌస్ లను సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్లలో నీటి సామర్థ్యం ఎంత ఉంటుంది, నీటిని విడుదల చేయు విధానం, ఖరీఫ్ రబీ సీజన్ కు ఆయకట్టుకు నేటి విడుదల చేసే విధానం తదితర వివరాలను ఇంజనీర్లతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు జిల్లా కలెక్టర్కు వివరిస్తూ జూరాల ప్రాజెక్టు పూర్తి నేటి సామర్థ్యం 9.658 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి నిలువ 9.481 టీఎంసీ గలదని తెలిపారు. అలమట్టి నారాయణపూర్ డ్యామ్ ల నుండి నీటి విడుదల తర్వాత , ఉన్నత స్థాయి అధికారుల అనుమతితో నీటిని కిందికి విడుదల చేయడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతం 10 గేట్లను తెరిచి 41 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని, అలాగే పవర్ జనరేషన్ కోసం 37 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నెట్టంపాడుకు లిఫ్ట్ చేస్తున్న కెనాల్ ను కలెక్టర్ పరిశీలించారు. గూడెం దొడ్డి రిజర్వాయర్ ను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రిజర్వాయర్ కింద 6 వేల ఎకరాలకు ఆయకట్టు ఉందని, 1.190 టిఎంసి సామర్థ్యం గల రిజర్వాయర్ ద్వారా దిగువ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 1.190 టిఎంసి ల నుండి 10 టీఎంసీల వరకు నీటి సామర్థ్యాన్ని పెంచాలనుకుంటే దాదాపుగా 300 ఎకరాల అవసరం ఉంటుందని, ఎందుకు వేల కోట్ల నిధులు అవసరం పడుతుందని ఇంజనీర్లు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా స్టేజ్ -1, స్టేజ్ -2 పంప్ హౌస్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు ఇరిగేషన్ ఇంజనీర్లు ఈ ఈ రహీముద్దీన్, డ్యామ్ ఈ ఈ జుబేర్, డి ఈ ప్రవీణ్ కుమార్ ఇతర ఇరిగేషన్ అధికారులు, ఏఈ లు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణ కేంద్రంను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



అక్షర విజేత సిద్దిపేట ఈ కేంద్రంలో కుక్కల ఆపరేషన్ చేసే విధానం గూర్చి పశుసంవర్ధక శాఖ అధికారులు వివరించారు. అలాగే ప్రస్తుతం 20 కుక్కలకు ఆపరేషన్ చేసినట్లు ఈ కేంద్ర డాక్టర్. శ్రీనివాస్ అదనపు కలెక్టర్ కి తెలిపారు. అలాగే కుక్కల ఆశ్రమంను చూశారు. కేంద్ర పరిసరాలు, లోపల ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చేసుకోవాలని సూచించారు. కేంద్ర ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా అందరితో కలిసి మొక్కను నాటారు. అనంతరం ప్రక్కన గల ప్రాంతీయ పశు వైద్యశాల లోపల మెడిసిన్ విభాగం, మైనస్ సెల్సియస్ డిగ్రీ భద్రపరిచే వీర్యకణాల పరికరం ఇతరత్రా అన్నింటిని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ

రాష్ట్ర మొత్తం మీద పిచ్చి కుక్కల వల్ల చాలా మంది చిన్న పిల్లలు, పెద్దవారు ఎంతగానో ఇబ్బందులు గురవుతున్నారని విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో వీధి కుక్కలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించడానికి సిద్దిపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ పునః ప్రారంభిస్తున్నామని,కుక్కల బెడద ఉందని సమాచారం అందిస్తే వాటిని ప్రత్యేక వాహనం లో పట్టుకొని కేంద్రానికి తీసుకువచ్చి ఎస్ఓపి ప్రకారం వాటికి స్టెరిలైజేషన్ మరియు సర్జరీ చేసి ఇక్కడ కొన్ని రోజులు ఆశ్రమంలో విశ్రాంతి కొరకు ఉంచి ఆ తర్వాత వాటిని ఎక్కడ తెచ్చారో ఆ ప్రాంతంలో విడిచిపెడతారు.

దీని ఫలితం తొందరగా గర్భం రాదని.. రానున్న రోజుల్లో కుక్కల బెడద అనేది లేకుండా పోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పట్టణ ప్రజలపై అక్కడక్కడ వీధి కుక్కలు దాడులు చేస్తున్నాయని, వీధి కుక్కలను నియంత్రించడంపై సిద్దిపేట మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సాధించిందని అన్నారు. సిద్దిపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి కుక్కలకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఇక్కడే చేయనున్నట్లు తెలిపారు.

వీధి కుక్కలతో ప్రజలు ఎవరైనా ఇబ్బంది ఎదుర్కొంటే మున్సిపల్ అధికారులకు కానీ, ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిర్వాహకులకు గాని సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. రానున్న రోజుల్లో ఈ కేంద్రాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ప్రేరణ, పశు వైద్యాధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు-సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన జక్కంపూడి రాజాశుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్



అక్షర విజేత, రాజమహేంద్రవరం వైయస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియ మితులైన వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజాకు రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ శనివారం శుభాకాంక్షలు చెబుతూ పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువాతో అభినందించారు.

సరైన సమయంలో సరైన బాధ్యతలు అప్పగించినట్టుగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం చేసేందుకు ప్రజాపక్షాన పార్టీని పునరంకితం చేసేందుకు జక్కంపూడి రాజా సమర్థవంతమైన సేవలు అందిస్తూ యువజన విభాగం పటిష్టవంతానికి నాయకత్వాన్ని అందిస్తారని డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక అభినందించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా ఆయన సతీమణి డాక్టర్ జక్కంపూడి రాజశ్రీ లను సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జక్కంపూడి రాజాకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక, మైనార్టీ సెల్ ఆరిఫ్, ఇన్నీసు పేట అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గుత్తుల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# రాజమహేంద్ర వరంలో ప్రారంభమైన టూ వీలర్స్, కార్లు మెగా ఆటో ఎక్స్పో- 2024

**-కార్ల విభాగాన్ని ప్రారంభించిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్**




అక్షర విజేత, రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ లో టూ వీలర్స్, కార్లు మెగా ఆటో ఎక్స్పో -2024 ఏర్పాటు చేయడం అభినందనీయమని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ లో టూ వీలర్స్, కార్లు మెగా ఆటో ఎక్స్పో 2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ, వాహన చోదకుల రక్షణ, భద్రత పై అవగాహన, టూ వీలర్స్, కార్లను సరళమైన రీతిలో అందుబాటులోకి తీసుకురావడం, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వాహన చోదకంపై అవగాహన పెంపొందించడం తదితర అంశాలను ఆధారం చేసుకుని ఈ ఆటో ఎక్స్పోను ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ చాలా ముఖ్యమని, అదే విధంగా టూ వీలర్స్ కు హెల్మెట్ ధరించాల్సి ఉందని ఇటువంటి సేఫ్టీ ప్రమాణాలను పాటిస్తూ వాహనాలను నడపాల్సిన అవసరం ఉందని, ఇదొక సామాజిక బాధ్యతగా అందరూ గుర్తించాలని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తో పాటు డాక్టర్ గూడూరి రాధిక హాజరయ్యారు. కార్యక్రమంలో ఇన్నిసుపేట అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గుత్తుల భాస్కర్, మెగా ఎక్స్పో నిర్వాహకులు, వివిధ కార్ల కంపెనీల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# రామపూర్ లో ఉచిత హెూమియో వైద్య శిబిరం

అక్షరవిజేత,పెబ్బేరు: నేషనల్ ఆయుష్ మిషన్ కింద తెలంగాణ ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హెూమియో డిస్పెన్సరీ పెబ్బేరు వారి ఆధ్వర్యంలో శనివారం రోజు రామాపూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు.రోగులకు బిపి,షుగరు, కీళ్లవ్యాధులు,చర్మరోగాలు,నడుమునొప్పి,మలబద్ధకం, మెడ నొప్పులు మరియు తదితర దీర్ఘకాలిక రోగాలకు పరీక్షలు చేసి ఉచిత హెూమియో మందులు పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరంలో 95 మందికి పరీక్షలు నిర్వహించామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర తెలిపారు.ఈ శిబిరంలో ఫార్మసిస్టులు గోపాల్ గౌడ్,సురేందర్ ,ఏఎన్ఎం వెంకటమ్మ,రాములు,ఆశ,నస్రీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో భాషాభివృద్ధి , చతుర్విధ పెంపొందించాలి

## నోడల్ ఆఫీసర్ బి. సత్తయ్య



అక్షర విజేత కొండపాక ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలతో విద్యార్థులకు అన్ని అంశాల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని కుకునూరుపల్లి మండల నోడల్ ఆఫీసర్(ఎం ఎన్ ఓ)బి. సత్తయ్య ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక , ఉన్నత పాఠశాలలను శనివారం సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరీక్షించారు. ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న ఎల్ ఎఫ్ ఎల్ ఉన్నత పాఠశాలలో ఎల్ఐపి కార్యక్రమాలను అమలు చేస్తూ విద్యార్థుల స్థాయిలను పెంపొందించాలన్నారు. అందరు విద్యార్థులు భాషాభివృద్ధి, చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా బోధన సాగాలన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా అంశాలను పెంపొందించాలన్నారు. గుణాత్మక విద్యను అందించాలన్నారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. మండలంలోని తిప్పారం ప్రాథమిక, ఉన్నతపాఠశాలలు, ముద్దాపూర్,మంగోల్ ప్రాథమిక పాఠశాలలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సి ఆర్ పి సంతోష్, తిప్పారం ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు రాజ్ బహదూర్, ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అదిరోహించాలి

## - విఎంఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి



అక్షర విజేత కొండపాక విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటే ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని దానికి అనుగుణంగా నిరంతరం కృషి చేస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారని అన్నారు. స్థానిక కొండపాకబాలికలఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బి విటల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన నో బ్యాగ్ డేలో భాగంగా ప్రేరణ కార్యక్రమం సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యావంతుల ఆధ్వర్యంలో విద్య అందించడం జరుగుతుంది. దీనివల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగి సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలో మూస విధానం ద్వారా విద్యార్థులకు తాత్కాలిక అభివృద్ధి కనిపించిన, దీర్ఘకాలంలో తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకున్న ఆ రంగంలో నిష్ణాతులైన విజేతల జీవిత చరిత్ర ద్వారా ప్రేరణ పొంది, లక్ష్యసాధన కోసం నిరంతర కృషి చేయాలన్నారు. ఏ విధమైన ఒత్తిడి లేకుండా విద్య ఆర్జిస్తే, దానివల్ల ఉత్తమ ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా వి.ఎం.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గుర్తింపు కార్డు మరియు బెల్టు ఇవ్వడం జరిగింది అదేవిధంగా పాఠశాల అవసరాల కోసం బీరువాలను బహుకరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల శ్రమను గుర్తించి వారి కలలకు అనుగుణంగా చదువుకున్నప్పుడే తల్లిదండ్రులు సంతోషిస్తారని అన్నారు. దానివల్ల తమ గ్రామం, దేశం అభివృద్ధి చెందుతుందని, దేశం అభివృద్ధి జరగాలంటే ప్రతి వ్యక్తి తన కర్తవ్యాన్ని సక్రమంగా పూర్తిచేయాలని అన్నారు. విద్యార్థి తన విధిని సక్రమంగా నిర్వర్తించడం అంటే సక్రమంగా చదువుకోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ యాద లక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి, హారతి, మహేందర్ రెడ్డి, గున్నాలశ్రీనివాస్, కనకయ్య, బాల మల్లయ్య, సత్యలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోకపోతే బిఆర్ఎస్ నాయకులకు గుణపాఠం తప్పదు



అక్షర విజేత నర్సంపేట/ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ అమలును జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు పనికట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్ విమర్శించారు,నేడు నర్సంపేట పట్టణంలో రెండు లక్షల రుణమాఫీ జరగలేదంటూ బిఆర్ఎస్ నాయకులు దొంగ చాటున వేసిన వాల్ పోస్టర్లను ఆగ్రహంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు దండెం రతన్ కుమార్ చించి వేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రైతు ఋణమాఫీ అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు బురద జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజల్లో అబాసు పాలు అవుతున్నారని, నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకునికి నిజంగా రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఋణమాఫీ కానీ రైతన్నల జాబితాను జిల్లా కలెక్టర్ కు అందించాలని, రైతు రుణమాఫీ జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకుడు రైతులను రెచ్చగొట్టి రోడ్లను ఎక్కిస్తే తన ఉనికి నిలబడుతుందని తాపత్రయ పడుతున్నాడని దుయ్యబట్టారు,పది సంవత్సరాల కాలంలో రైతు ఋణమాఫీ, రైతుబంధు పేరిట కోట్లాది రూపాయలను పక్కదారి పట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ప్రజలకు సమాధానం చెప్పలేక సిగ్గుతో తలదించుకుని రైతన్నలను తప్పుదారి పట్టిస్తున్నారని, రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న రైతు ఋణమాఫీ పూర్తిస్థాయిలో కానీ రైతులకు అండగా నిలబడుతూ, అవగాహన కల్పించి వ్యవసాయ అధికారులను కలిసే విధంగా ప్రోత్సహించి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రెండు లక్షల రైతు రుణమాఫీని అందరికీ అందించడంలో భాగస్వామి అయి బిఆర్ఎస్ నాయకులు తన నిజాయితీని నిరూపించుకోవాలని,గత ప్రభుత్వం లాగా రుణమాఫీని పత్రికా ప్రకటనలకే పరిమితం చేయకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా జిల్లా కలెక్టర్ ను, ప్రభుత్వ అధికారులను, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించే విధంగా కూడా అవకాశం కల్పించిందనే సత్యాన్ని పక్కదారి పట్టిస్తూ అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా మానుకోవాలని లేకపోతే రైతుల చేతిలో గుణపాఠం తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. నర్సంపేట పట్టణంలో రెచ్చగొట్టే,చిల్లర రాజకీయాలు, పత్రికా పోజులు మానుకోకపోతే ప్రత్యక్ష గుణపాఠం చెప్తామని పేర్కొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



అక్షరవిజేత, నిజాంసాగర్ : కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం చిన్న తడ్గూర్ గ్రామంలో రోడ్డు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు నాయకత్వంలో జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందు వరుసలో దూసుకుపోతుంది. ఈ తరుణంలో శనివారం ఎమ్మెల్యే ఆదేశానుసారం మండల కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి రోడ్డుపనులు ప్రారంభించడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరాస్వార్ సాయిలు చౌలావర్ హన్మండ్లు స్వామి ఎక్స్ ఎంపీపీ రామ్ పటేల్ ఎక్స్ మండల్ అధ్యక్షులు వట్నాల్వార్ రమేష్ ఎక్స్ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్ కొండావార్ రాజన్న ఇరాన్న ఎక్స్ ఆత్మ కమిటీ గంగాధర్ ఖరగ్ మధురౌ పాటిల్ బండివార్ గోపి బాలు యాదవ్ యువ నాయకులు అముల్ షిండే గ్రామ అధ్యక్షులు గంగారాం బాలాజీ యదరావ్ శంకర్ పాటిల్ కర్ల సాయిలు తుమ్మార్ రాములు కోటర్వార్ సందీప్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ!

## -ఐకెపి ఏపిఎం వెంకటేశ్వర్లు.!!



అక్షర విజేత ,శివంపేట. శివంపేట మండల మహిళలకు స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు శివంపేట మండల ఐకెపి ఎపిఎం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ సంగారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ మహిళలకు నెల రోజులపాటు సంగారెడ్డిలో ఉచితశిక్షణ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గలవారు రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, పదవ తరగతి మేమో, నాలుగు ఫోటోలు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో సెప్టెంబర్ మూడవ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9704446956,9490129839. నంబర్లను సంప్రదించాలని ఏపిఎం వెంకటేశ్వర్లు సూచించారు.

# పబ్బ ఆరాధ్య, జన్మదిన సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో కుర్చీలు ఫర్నిచర్ పంపిణీ!

## -పీఎంజి యువసేన ఆధ్వర్యంలో!!



అక్షర విజేత, శివంపేట.శివంపేట్ మండల ఆపద్బాంధవుడు, ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా కూతురు జన్మదినం సందర్భంగా శివంపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు కుర్చీలు ఫర్నిచర్ పంపిణీ చేశారు. అనంతరం పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల పబ్బా ఆరాధ్యనిండు నూరేళ్లుఆయు ఆరోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ శివంపేట గ్రామఉపసర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిని అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి,చిన్నారులు తాజా మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి వెంకటేష్,ముయ్యడ్డి సింహం, పంబల్ల సంతోష్, బాసంపల్లి రామా గౌడ్, దడవై అశోక్ గొల్ల శ్రీనివాస్ యాదవ్, లస్కరి నరసింహులు, గొట్టిముక్కల దర్శన్, బసంపల్లి సుదర్శన్ గౌడ్, ముద్దగాళ్ల రాజు, రాజీపేట నాగేష్, ఖదీర్ జోగిని బాబు, కొత్తపేట వెంకటేష్ ,వజ్జ హరి, పత్రాల త్రినేష్ గౌడ్ పంబల్ల సందీప్ నవీన్, రేవంత్ అజయ్, వజ్జ శ్యామ్, మంగోలి బాలు, పంబల్ల రాము,నవీన్, షేక్ అలీ, పెద్దకోళ్ల ప్రవీణ్, పోచయ్య వంశీ నర్సింలు నవీన్, కుంట్ల నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రిక

## -పులిమామిడి రాజుకు అందజేసిన మార్కండేయ కాలనీవాసులు



అక్షర విజేత సంగారెడ్డి స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం, శ్రావణ మాస బహుళ దశమి ఆగస్టు 28 బుధవారం నాడు మార్కండేయ నగర్ కాలనీ, గ్రామం వెంకటాపూర్ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ బోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న , పెద్ద తేడాలు లేకుండా భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా పులిమామిడి రాజు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తాజా మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, కాలనీవాసులు గంగారం, హరి, వీరేశం, సురేష్ , సదానందం, రామస్వామి, అరుణ్ కుమార్, గద్దె నరేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# నూతన డిసిఎస్ఓ గా టి. కిరణ్ కుమార్



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి. నిర్మల్ జిల్లా డిసిఎస్ఓ అధికారిగా టి కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డి ఎస్ ఓ గా పనిచేసిన ఆనందిత రాజన్న సిరిసిల్ల కు బదిలీ అయ్యారు. అదిలాబాదులో పనిచేసిన టి కిరణ్ కుమార్ నిర్మల్ జిల్లా డి సి ఎస్ ఓ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. నీ టీ కిరణ్ కుమార్ కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# అఖిలాంధ్ర సాధు పరిషత్ 60వ మహాసభలకు ఎంపీ కి ఆహ్వానం



అక్షర విజేత,, దేవరపల్లి గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో స్థానిక.కరటూరి ఫంక్షన్ హాల్ లో 2025 జనవరి 18,19 ,20,21 తేదీల్లో అఖిలాంధ్ర సాదు పరిషత్ 60వ మహాసభలు ఈ మహాసభలకు భారతదేశ వ్యాప్తంగా 300 మంది సాధువులు హాజరవు తున్నారు సంస్థ అధ్యక్షురాలు శ్రీశ్రీశ్రీ మాత పర విద్య నందగిరి స్వామి ఆధ్వర్యంలో శోభాయాత్ర ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, సత్సంగం కార్యక్రమాలు నిర్వహించబడును ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు మరియు రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి నీ ఆహ్వానించారు ఈ కార్యక్రమా లో ఆహ్వాన సభ్యులు గద్దె మునేశ్వర రావు దంపతులు, సుంకవల్లి వెంకట రామారావు, కారుమంచి రమేష్ దంపతులు మరియు ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు విశ్వ హిందూ పరిషత్ కొవ్వూరు జిల్లా కార్యదర్శి గంగాధర్ నున్న శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జ్ఞాన సరస్వతి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




అక్షర విజేత మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రం హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీ జ్ఞాన సరస్వతి పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణతో ఉట్టికొట్టే కార్యక్రమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అష్టమి రోజున కృష్ణుడు జన్మించాడని, చెడుపై మంచిని సాధించే చిహ్నంగా దుష్ట శిక్షణ, శిష్టరక్షణకై వెలసిన కృష్ణావతార దినాన్ని కృష్ణాష్టమిగా జరుపుకుంటాం అన్నారు. విద్యార్థులంతా మత సామరస్యం కలిగి ఉండాలని, పండుగలను అందరూ కలసి జరుపుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులని జాతి సమైక్యత దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. చిన్నారులు, కృష్ణుడు, గోపికల వేషధారణ అభినయంతో, సాంస్కృతిక కార్యక్రమాలతో సబికులను ,తల్లిదండ్రులను ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెండు లక్షల 50వేల రూపాయలు ఎల్ ఓ సి అందజేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి.!!



అక్షర విజేత ,శివంపేట.నర్సాపూర్ లోని కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో శివ్వంపేట మండలం మల్లుపల్లి తండాకు చెందిన కేతవత్ సునీత అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో నిమ్స్ ఆసుపత్రిలో పై చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్. ఓ.సీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రములో శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి, జిల్లా నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి , గంగాధర్ , మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త , మాజీ జెడ్పిటిసి కమల పూల్ సింగ్, దావూద్, వారాల గనేష్, ప్రభు లింగం , ఈసరపు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత ఎస్సై ఎండి ఆసిఫ్



అక్షర విజేత,నంగునూర్:- నంగునూరు మండలం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోఉదయం 6 గంటల రాజగోపాల్పేట ఎస్సై ఎండి ఆసిఫ్ వారి సిబ్బంది తో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో నాగరాజుపల్లి గ్రామ బస్టాండ్ వద్ద TG 03 T 0274 ఆటో లో PDS రైస్ ను హనుమకొండ కి చెందిన బుక్య గణేష్, బుక్య తరుణ్ కుమార్,మాడోతూ రవికుమార్ కలిసి అక్రమంగా సిద్దిపేట కు తరలిస్తుండగా పట్టుకొని విచారించి పిఎస్ కు తీసుకొచ్చి కేసు నమోదు చేయడం జరిగింది

# రాజకీయ లబ్ది కోసమే బి.ఆర్.ఎస్. ధర్నాలు

**-యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్**




అక్షర విజేత నర్సంపేట/ రాజకీయ లబ్ది కోసమే బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ ఎద్దేవా చేశారు..ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బి.ఆర్.ఎస్.నాయకులు జీర్ణించుకోలేక కడుపుమంట అసూయ ఈర్ష్యతో రాజకీయ లబ్ది కోసం ధర్నాలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు ఆనాడు రైతుల బాధలు కనబడలేదా?అని ప్రశ్నించారు.ఆనాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు ఉచితం గా ఇస్తా రైతును రాజును చేస్తా అని మాయమాటలు చెప్పి,కనీసం 10 ఏండ్లలో రేషన్ కార్డ్స్ కూడా ఇవ్వని బి ఆర్ ఎస్ పార్టీ మీరా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడేది అని ప్రశ్నించారు. ఆనాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ ఎలా చేసిందో నేడు రేవంత్ రెడ్డి మరియు దొంతి మాధవరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం రైతులకు 2లక్షల రూపాయల హామీ నెరవేర్చిందని సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది మోసపూరిత బి.ఆర్.ఎస్.పార్టీ నాయకుల మాటలు విని ఆగం కావొద్దని అర్హత ఉండి రుణమాఫీ జరగని రైతులు స్థానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందిచాలని అర్హులైన ప్రతి రైతుకు చెప్పిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేసి తీరుతుందని అన్నారు.ఇన్నాళ్లు అధికారంలో ఉండి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బ్రష్టు పట్టించిన మీరా మాకు నీతులు చెప్పేది అంటూ బిఆర్ ఎస్ నాయకులను ప్రశ్నిస్తున్నానని అన్నారు.హామీ ప్రకారం రాష్ట్రం తీవ్రంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రైతుల సంక్షేమం కోసం వారిని రుణ విముక్తులను చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా బి.ఆర్.ఎస్.నాయకులు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని సూచించారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి తరలిరండి

**- అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సావనపెల్లి రాకేష్.**





అక్షర విజేత, మానకొండూరు: మానకొండూరు నియోజకవర్గం, ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి తరలిరావాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సావనపెల్లి రాకేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం 11 గంటలకు కందికట్కూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, రాజకీయ పార్టీలకతీతంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి, ప్రారంభికులుగా మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విగ్రహ ఆవిష్కరణ చేస్తారని, ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రొఫెసర్ కాశీం, ఉస్మానియా యూనివర్సిటీ, బూరం అభినవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కులనిర్మూలన పోరాటసమితి, కొమ్ము రమేష్ రాష్ట్ర అధ్యక్షులు, బహుజన ఉపాధ్యాయ సంఘం, విశిష్ట అతిథులుగా ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, గౌరవ అతిథులుగా మానకొండూరు మాజీ ఎమ్మెల్యేలు, రసమయి బాలకిషన్, మాజీ రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్, ఆరెపెల్లి మోహన్ మాజీ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు, సందీప్ కుమార్, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల జిల్లా, అఖిల్ మహజన్, ఐపీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా, ఉన్నతాధికారులు, దళిత, బహుజన ప్రజా సంఘాల నాయకులు, తదితరులు హాజరవుతారని ఆయన అన్నారు.

# ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని తహశీల్దార్ కు వినతిపత్రం



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పణ.

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆద్వర్యంలో ఈరోజు తొర్రూరు లో స్థానిక తహశీల్దార్ కి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ప్రకారం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి జనాభా దామాషా ప్రకారం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకూ దాని ఊసెత్తకుండా గిరిజనులను చేస్తున్నారు అని, తక్షణమే చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ, గిరిజన గూడేలలో మరియు తండాల్లో రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆదివాసీ గూడేలలో మరియు తండాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన గిరిజన యువతకు ఎస్టీ కార్పోరేషన్ మరియు ఐటీడీఏ ల ద్వారా పది లక్షల రూపాయల రుణాన్ని స్వయం ఉపాధి కై మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ ఉపేందర్, శివ ,నడిగడ్డ సందీప్,నూకల నవీన్,శీలం శ్రీనాథ్,భాస్కర్ నాయక్, భూక్యా నాగేష్, ధరావత్ తేజస్,మాదగాని వరుణ్, సతీష్,సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీ అమలు చేయాలి

**-సురేష్ గోండ సిఐటియు డిమాండ్**




అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయం ముందు జుక్కల్ మండలంలోని. వివిధ ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికులు అందరూ పాల్గొని ధర్నా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు నెలకు పదివేల వేతనం. పెంచుతామని. కార్మికుల సమ్మె సందర్భంగా మాట ఇచ్చినారు అని గుర్తు చేశారు. కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు. పెండింగ్ బిల్లులు. వంట పాత్రలు.. కొన్ని పాఠశాలలలో. వంట గదిలో కొత్తవి నిర్మించాలని. కార్మికులందరికీ. పిఎఫ్ ఈఎస్ఐ. సౌకర్యాలతో పాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సురేష్ గొండ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. ఎస్ఎఫ్ఐ. జిల్లా కార్యదర్శి. అజయ్ కుమార్. మండల నాయకులు. షేక్. ఫిర్దోస్. మధ్యాహ్న భోజనకార్మిక సంఘం నాయకులు నరసింహులు. చందర్. కిరణ్ కుమార్ పుల్లవా గంగామణి గోదావరి రాం బాయ్. సునీత. లలిత. లక్ష్మం భాయ్ జగదేవి. విట్టల్ తదితరులు పాల్గొన్నారు

# పరకాల మున్సిపాలిటీని సుందరీకరణ చేసి అభివృద్ధిలో ముందు ఉంచాలని,తన ఆలోచనకు తగ్గట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు




**అక్షర విజేత / పరకాల ప్రతినిధి** శనివారం పరకాల పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులు,కౌన్సిలర్లు తో కలిసి పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

పరకాల మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాల్సిన మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యం విడాలని,పనులను స్పీడప్ చేస్తూ పనులు చేయించాల్సిన అధికారులు అనుకున్న స్థాయిలో పని చేయడం లేదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన నిధులు ప్రణాళిక బద్ధంగా అత్యవసర పనులకు వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

పరకాల మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి కోరడం జరిగిందని ఇటీవల 18వ తేదీన ఇన్చార్జ్ మంత్రి పరకాల కి వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఎంఎల్ఏ అధికారులను ఆదేశించారు.

పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా నీటిని సరఫరా చేయాలన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు.

మున్సిపాలిటీలో పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు.

అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించరాదాని హెచ్చరించారు

# రుణమాఫీపై చిత్తశుద్ధి ఏది..? ఆత్మకూరులో రైతుల పోరు..

## -రైతులతో కలిసి ధర్నాలో బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**అక్షర విజేత / పరకాల ప్రతినిధి** రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, రాష్ట్రంలో సగం మందికి కూడా రుణమాఫీ చేయకపోవడం సర్కారు చిత్తశుద్ధిని చెప్పకనే చెబుతున్నదని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రుణమాఫీపై ప్రభుత్వంలోని మంత్రులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఈ పద్ధతి మార్చుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలతో రైతులను ఆగం చేసి మల్లి మోసం చేయవద్దని సూచించారు.రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అయ్యేవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ రణం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.స్థానిక ఎమ్మెల్యే గారు రైతులమీద మీకు ప్రేమ ఉంటే సొసైటీలు, బ్యాంకులలో పర్యటించి ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారో..ఇంకా ఎంతమందికి చేయాలో లెక్కలు తీయండి.ఆత్మకూరు సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయి.అక్రమాలకు పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దామెర,ఆత్మకూరు మండలాల రైతులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ యందు 10 తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలు సెప్టెంబర్ 10వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ఓపెన్ స్కూల్ ద్వారా దూరవిద్య మాధ్యమంలో పదోతరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు జరుగుచున్నవి. రెగ్యులర్ గా చదువుకోలేని వారికోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోఆర్డినేటర్ కె. వెంకటయ్య తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) వికారాబాద్ పాఠశాలలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ కే.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్ట్ :31 తేదీ నాటికి పదో తరగతిలో అడ్మిషన్ పొందుటకు గాను విద్యార్థులు 14 సంవత్సరాలు, ఇంటర్ విద్యార్థులు 15 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన తెలిపారు. అదేవిధంగా సప్లమెంటరీ విద్యార్థులు ఈనెల ఆగస్టు 30 తేదీ వరకు ఫీజు చెల్లించాలని ఆయన అన్నారు. 25 రూపాయ ఫైన్ తో సెప్టెంబర్ 4వ తేదీ, 50 రూపాయల ఫైన్ తో సెప్టెంబర్ 9 వరకు చెల్లించాలని అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వికారాబాద్ ప్రధాన ఉపాధ్యాయులు, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కె. వెంకటయ్య 9502863645 ను ఈ కింది ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

# ఇండియా పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక, బిషప్ ప్రతాప్.




**గోపాలపురం మండల అక్షర విజేత,** నూతన కార్యవర్గం ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిలర్ తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నుండి, రాష్ట్ర నాయకత్వం ఆంధ్రప్రదేశ్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ రెవరెండ్ ప్రతాప్ కొమ్మనపల్లి, రెవరెండ్ జోహాని హలో నాన్ . తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు డాక్టర్. రెవరెండ్ ఒడేమోజీస్ బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులుచే. రెవరెండ్, తానేటి రాజు తూర్పుగోదావరి జిల్లా ఏఐసీసీ వైస్ ప్రెసిడెంట్ గా గోపాలపురం నియోజకవర్గం సిహెచ్ శామ్యూల్ రాజ్, రెవరెండ్ పి, పౌలన గోపాలపురం ఏఐసీసీ ప్రెసిడెంట్ గా , పొలిటికల్ వింగ్ అధ్యక్షులు రెవరెండ్ పి, సాల్మన్ రాజు, మహిళా విభాగం అధ్యక్షులు పాస్టర్, దుగ్గిరాల జ్యోతి ఎన్నుకున్నారు. మమ్మలను కార్యవర్గంలో చేర్చుకున్నటువంటి రాష్ట్ర నాయకులకు మా ప్రత్యేక కృతజ్ఞతలు వందనాలు తెలిపారు

# మాత్స్య శాఖ కార్యాలయం సందర్శన



**అక్షర విజేత/మరికల్/ధన్వాడ** నారాయణపేట జిల్లా కేంద్రంలో లోని మాత్స్య శాఖ కార్యాలయం ను రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ పెషి డాక్టర్ వినోద్ కుమార్, మరియు హైకోర్టు అడ్వకేట్, వీరికి ఘణస్వాగతం పలికి, శాలువా పూల బొకేతో సన్మానించిన జిల్లా మాత్స్య శాఖ అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్,జిల్లా మాత్స్య శాఖ అధికారి వెంకయ్య, ఉపాధ్యక్షులు నర్సింహ నాయుడు, డైరెక్టర్ హన్మంతు, ఈ కార్యక్రమం లో జిల్లా ముదిరాజ్ మహసభ అధ్యక్షులు సరఫ్ నాగరాజు , మాజీ సర్పంచ్ హన్మంత్ , మాజీ కౌన్సిలర్ అప్పిరెడ్డి పల్లి రాము ,లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ముండ్రాయి గ్రామంలోఎస్సీ ఎస్టీ కేసు పై విచారణ సిద్దిపేట ఏసిపి మధు



**అక్షర విజేత,నంగునూర్ :-** నంగునూరు మండలం ముండ్రాయి గ్రామానికి చెందిన కల్లాటి గిరిబాబు భూమి జాగ విషయములో అదేగ్రామానికి చెందిన గుండెల్లి రాములు తో గొడవ జరగగా కల్లటి గిరిబాబు వారి పైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినది దానిపై సిద్దిపేట ఏసీపి మధు ముండ్రాయి గ్రామానికి వచ్చి ఎస్సీ ఎస్టీ కేసు విచారణ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో ఏసీబీ మధు, రాజగోపాల్పేట ఎస్సై ఎండి ఆసిఫ్, పోలీస్ సిబ్బంది బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# పురాతనమైన వాటర్ ట్యాంక్ కూల్చివేత

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట పట్టణంలోని 17వ వార్డు అన్నపూర్ణేశ్వర గుడి వెనుక శిథిలావస్థలో ఉన్న పురాతనమైన వాటర్ ట్యాంకును అధికారులు శనివారం కూల్చి వేశారు. చుట్టుపక్కల ఉన్న బిల్డింగులకు ఎటువంటి నష్టం జరగకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఖాళీ స్థలంలో ట్యాంకు కింద పడేలా జాగ్రత్తలు తీసుకున్నారు. కౌన్సిలర్ రాధా వేణుగోపాల్ మాట్లాడుతూ.. ట్యాంక్ వల్ల కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నందున అధికారులతో మాట్లాడి కూల్చి వేశామన్నారు.



# సిద్దిపేట-మెదక్ రహదారిపై బైఠాయించిన విద్యార్థులు



**అక్షర విజేత సిద్దిపేట** అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామస్థులు విద్యార్థులతో కలిసి రాస్తారోకో చేపట్టారు. పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి డిప్యుటేషన్ చేయడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. విద్యార్థులు, గ్రామస్థులు, మాజీ సర్పంచ్ రాజయ్య ఆధ్వర్యంలో సిద్దిపేట మెదక్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. వెంటనే డిప్యుటేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## బాలుడి మృతి.. ఆసుపత్రి వద్ద కుటుంబీకుల ఆందోళన



**అక్షర విజేత సిద్దిపేట** వైద్యుల నిర్లక్ష్యం కారణంగా బాలుడు అయాన్స్ మృతి చెందాడని ఆరోపిస్తూ కుటుంబీకులు సిద్దిపేట ప్రైవేట్ ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. వారి వివరాలు.. మండలం చిన్నకోడూరు గ్రామం అల్లిపూర్కు చెందిన రాజు-రజిత కుమారుడు అయాన్కు 19న జ్వరం రాగా ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యుడు మాత్రలు రాసి ఇంటికి పంపారు. 22న మళ్లీ జ్వరం రాగా పరీక్షిస్తే డెంగ్యూగా తేలడంతో అడ్మిట్ చేయాగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ ను ఆహ్వానించిన గౌడ సంఘ నాయకులు



**అక్షర విజేత నర్సంపేట/** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలకు బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను ఆహ్వానించిన గౌడ సంఘం నాయకులు

నర్సంపేట పట్టణంలోని పాపన్న సెంటర్ బహుజన వీరుడు స్వయం పరిపాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకల కార్యక్రమంనికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ కమిటీ,మోకుదెబ్బ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ గౌడ సంఘం నాయకులు గోపగాని వెంకన్న గౌడ్ డ్యాగల శ్రీనివాస్ ను ఆహ్వానించారు.

## ఇంజనీరింగ్ విద్యలో నాలుగేళ్లు ఎంతో ముఖ్యం విసి ప్రొఫెసర్ వెంకటరమణ.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** ఆర్జీయూకేటీ బాసరలో ఇండక్షన్ ప్రోగ్రాం లో భాగంగా వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ ఆదేశాల మేరకు ఆర్జీయూకేటీ అధ్యాపకులు డా. చంద్రశేఖర్ రావు,అసోసియేట్ డీన్ అకడమిక్స్ అండ్ ప్లానింగ్ మరియు డాక్టర్ ఎన్ విజయ్ కుమార్,అధ్యాపకుడు ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో నాలుగేళ్లు జీవితానికి ఎంతో కీలకమని తెలిపారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో రాణించేందుకు మంచి ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక విద్య రంగంలో అనేక మార్పులు చేర్పులు రావడానికి గమనిస్తూ ఎప్పటికప్పుడు తమను తాము ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు.ఇండక్షన్ ప్రోగ్రాం తదనంతరం వివిధ విభాగాలను విద్యార్థులు సందర్శించారు. కార్యక్రమంలో సమన్వయ కర్త కిరణ్ కుమార్,ఈసీఈ డిపార్ట్మెంట్ అధ్యాపకులు రాధాకృష్ణ,వివిధ విభాగాధిపతులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన గౌడ సంఘం నాయకుడు ఎన్.ఆర్.జి



**అక్షర విజేత పెబ్బేర్** పెబ్బేరువనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రం గౌడ సంఘానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎన్.ఆర్.జి శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి అభివృద్ధికై అహర్నిశలు కష్టపడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటున్న ఎమ్మెల్యే నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాయకులు తిరుపతయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, యాపర్ల రామ్ రెడ్డి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువులో అనుమతులతో కూడిన అక్రమ కట్టడం

### -ఎఫ్ టీఎల్ అని తెలిసి కూడా అనుమతులు ఇచ్చిన జిహెచ్ఎంసి అధికారులు





**అక్షరవిజేత,శేరిలింగంపల్లి :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువులో గల ప్లాట్ నెంబర్ 192 ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ సర్వే నంబర్ 12 12/ఎ 13 గుట్టల బేగంపేట్ విలేజ్ చందానగర్ సర్కిల్ 21 లో ఇది ఎఫ్ టీఎల్ ఉన్నది అని తెలిసి కూడ మీడియేటర్ రా మాటలు విని ప్లాటును పరిశీలించకుండానే మరియు ఇరిగేషన్ నుండి ఎలాంటి ఎన్ ఓ సీలు లేకుండా నే భారీ ఎత్తున అవినీతికి పాల్పడి మీడియేటర్ల ద్వారా అనుమతులు ఇవ్వడం జరిగింది ఒక దిక్కు జిహెచ్ఎంసి పరిధిలోని చెరువులో ఎలాంటి కబ్జాలకు గురికాకుండా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెరువులలో కట్టిన భారీ నిర్మాణాల పై చర్యలు తీసుకోవడం జరుగుతుంది గత కొన్ని రోజుల క్రితమే హఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ లో గల ప్లాట్లను కూల్చివేసినరు ఇట్టి ప్లాట్లకు అనుమతులు కూడా ఉండే జిహెచ్ఎంసి అధికారులు సరియైన పరిశీలన లేకుండా అవినీతికి లోనై అనుమతులు ఇచ్చి అక్రమార్కులకు సహకరిస్తున్నారు ఇలాంటి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారు ముందే వీరు అనుమతులు ఇవ్వకుంటే వారు ఈ లాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా ఉంటుండే రంగనాథ్ బిల్డింగ్లను మట్టుకే కులుస్తున్నాడు కానీ ఇలా చెరువులలో అనుమతులు ఇచ్చిన అధికారుల పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫిర్యాదులు చేసిన గాని పట్టించుకోని ఇరిగేషన్ అధికారులను కూడా ఎలాంటి ఎలాంటి చర్యలు లేవు ఇకనైనా అవినీతికి పాల్పడి అనుమతులు ఇచ్చిన అధికారుల పైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అలాగే చెరువులను కుంటలను కాపాడగలరని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి కోరారు.

## రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని పునరాలోచించాలి

### -కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన 2లక్షల రుణమాఫీ చేయాలి

### -ధరణి సమస్యలు పరిష్కరించాలి

### -ఏ ఐ కె ఎమ్ ఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ముద్ద వీర మల్లప్ప కన్వెన్షన్ హాల్లో ఏఐకేఎంఎస్ అఖిల భారత రైతు కూలి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి కోటేశ్వరరావు మండల వెంకన్న మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణం కోసం 12 లక్షల చెట్ల కొట్టివేతను ఉపసంహరించుకోవాలి అడవులను రక్షించాలి ప్రకృతిని కాపాడుకోవాలి నిరుపయోగమైనటువంటి అనేక భూములు దేశంలో ఉన్నాయి. అలాంటి చోట రాడార్ స్టేషన్ ఏర్పాటు కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కొరకు ప్రభుత్వం కృషి చేయాలనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి రెండు లక్షల రైతు రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలనీ అన్నారు.రైతుల పాలిట శాపంగా మారిన ధరణి సమస్యలను పరిష్కరించాలని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి సమస్యల కోసం ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారని అన్నారు.కానీ ధరణి సమస్యలతో రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న సమస్యలు పరిష్కారం కావడం లేదు వెంటనే ధరణి సమస్యలను పరిష్కరించాలి. కౌలు రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలి కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించడం కోసం ప్రత్యేక పాలసీని తయారు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్ నాయకులు డేవిడ్ కుమార్, నాగేశ్వరరావు, భూమన్న, సారంగపాణి, నరసయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి టేకుమట్ల - రాఘవరెడ్డిపేట వంతెన..

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** త్వరలోనే టేకుమట్ల - రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులను పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే తొంభై శాతం నిర్మాణ పనులను పూర్తి చేసుకున్న వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. 2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని టేకుమట్ల - రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై ఉన్న వంతెన పిల్లర్లు కూలిన విషయం తెలిసిందే. అట్టి బ్రిడ్జి పిల్లర్ల నిర్మాణ పనులను రూ. 4.70 కోట్లతో చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తక్కువ సమయంలోనే వంతెన నిర్మాణంను పూర్తి చేసి, వాగవతలి తొమ్మిది గ్రామాలకు రాకపోకల సౌలభ్యం చేస్తున్న సదరు గుత్తేదారుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టేకుమట్ల మండల పార్టీ అధ్యక్షుడితో పాటు పలువురు మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి గుడి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

**అక్షర విజేత వడ్డేపల్లి** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ లో అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం కొరకు 18 సెంట్లు స్థలం దాతగా ఇచ్చినటువంటి సూర్య ప్రకాష్ ఆహ్వానం మేరకు ఎంఎల్ఏ విజయుడు,మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,లక్ష్మి రెడ్డి,యుగంధర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలో సవరణల కోసం అవకాశం

## : అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ఓటర్ల జాబితాలో సవరణల కోసం ఎన్నికల సంఘం ఓటర్లకు అవకాశాన్ని కల్పించిందని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వ హించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితాలో సవరణలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అక్టోబర్ 29 నాడు సవరణ చేసిన ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగు తుందన్నారు. ఆ రోజు నుండి నవంబర్ 28 వరకు ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు జనవరి 1, 2025 అర్హత తేదీ అని పేర్కొన్నారు. తుది ఓటర్ల జాబితాను జనవరి 6, 2025 నాడు విడుదల చేయడం జరుగు తుందన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్ వోలకు సహకరించాలని కోరారు..

ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డి.టి లు అబ్బాస్, ఇమామ్, ఆర్ఐ రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటకు చేరుకున్న పాదయాత్ర

**అక్షర విజేత సిద్దిపేట** పాదయాత్రకు సంఘీభావాన్ని ప్రకటించిన సిద్దిపేట తెలంగాణ జన సమితి నాయకులు.జాతి కోసం, మనగడ కోసం ఆదివాసి ప్రజల కి విద్య,వైద్యం అందాలని రోడ్డు మార్గలు వేయాలని,కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం నుండి హైద్రాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం వరకు 350 కిలోమీటర్లు పాదయాత్ర గా ఆదివాసి ఉద్యమకారుడు పెందురు ధర్మ్ ,ఆగస్టు 15 వ తేదీన ప్రారంభించారు. గాంధీ వేషంలో, రోడ్డు మార్గన పాదయాత్ర గా బయలుదేరి, శనివారం రోజు సిద్దిపేట కి చేరుకున్నారు. ఆదివాసి ప్రజల రోడ్డు కోసం సత్యాగ్రహ దీక్షను కొనసాగిస్తున్నాడు. తిర్యాని మండలంలో 29 గ్రామపంచాయతీలకు రోడ్డు రవాణా సౌకర్యం లేక గత 40 సంవత్సరాల నుండిఆదివాసి బిడ్డలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు మార్గం లేనందువల్ల ఆదివాసి బిడ్డలు పై చదువులు చదువుకోలేక దూరమవుతున్నారని, ఆదివాసి ప్రజలు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు పట్టణ ప్రాంతాలకు వెళ్లలేక అక్కడే రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని కొంతమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ ప్రాంతంలో రోడ్డు మార్గాలు వేసి ఆదివాసి ప్రజలకు విద్య వైద్యం రోడ్డు సదుపాయాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో తాను చనిపోయే వరకు అయినాఈ పోరాటం శాంతియుత మార్గంలో కొనసాగిస్తానని అన్నారు.ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి తమ ప్రాంతపు గోసను తెలియజేస్తానన్నారు.తెలంగాణ జన సమితి జిల్లా కో కన్వీనర్ అందే ప్రవీణ్.జిల్లా యూత్ అధ్యక్షులు కిసరి స్వామి తదితరులు పాల్గొన్నారు

# మరికల్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి సంబరాలు



**అక్షర విజేత /మరికల్/ ధన్వాడ** మరికల్ మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు అయిన పీస్ ఏంజెల్స్ హై స్కూల్, ప్రతిభ హై స్కూల్, రిషి హై స్కూల్, భారతి హై స్కూల్ తదితర పాఠశాలల యందు శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు గోపికల వేషధారణతో అలంకరించుకొని శ్రీకృష్ణుని వేషాధరణ చక్కగా అలంకరించి జున్నుపాల ముంతలను చేతిలో పెట్టుకొని చక్కటి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ వేషధరణలో విద్యార్థులు చాలా చక్కగా ముస్తాబై ఆనందంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రిషి హై స్కూల్ కరస్పాండెంట్ నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి, ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి, పీస్ ఏంజెల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ కుర్వ కస్పె మల్లేష్, డైరెక్టర్ ఆదిత్య బుక్స్ సెంటర్ తిరుపతి, భారతి హై స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి ప్రిన్సిపాల్స్ రఘు జీవన్, రాకేష్, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, రూప్ కిరణ్, సురేందర్ రెడ్డి, బి.తిరుపతి విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం సందర్భంగా అన్నదానం



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కేంద్రంలో తిరుమలనాథ గుట్ట పైన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూడో శనివారం సందర్భంగా వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అన్నదాత తోట శ్రీనివాసరెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మధు విజయాల్ పొంగలి దాత ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమము ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా వనపర్తి మండల రూలర్ ఎస్సై జలంధర్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు దాదాపు 2000 ప్రజలకు అన్నదాన నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ వనపర్తి జిల్లా చరిత్ర గల శ్రీశ్రీ తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని ఎన్నో దపాలుగా ఇక్కడ ఎమ్మెల్యే కి వినతి అందజేశామని మరి వారు స్పందించి రెండు కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం నుంచి నివేదికకు పంపించారని త్వరలో పర్యాటకంగా ప్రకటించి దాని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారని కానీ వనపర్తి నాయకులు కమిషనర్ కానీ చైర్మన్ గాని కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారనీ తిరుమలాయగుట్టపై ప్రజలకు దాహం తీర్చే పరిస్థితి కూడా కనబడుటలేదు చుట్టుముట్టు గ్రామాలు వేలమంది జనం వస్తుంటే కనీసం కనీస వసతులు ప్రభుత్వం వారు కూడా చేయడం జరగలే ప్రజలు ఎన్నో కష్టాలు పడి పాదయాత్ర చేస్తూదేవుని నమ్మకం పైన వచ్చి పాదయాత్రతో వస్తున్నారు వారికి కనీస వసతులు కూడా ప్రభుత్వం సమకూర్చలేదు మరి అదే విధంగా నాయకులు స్పందించినాలుగో శనివారం నాడు పెద్ద ఎత్తున వనపర్తి తిరుమలయ్య గుట్ట ప్రజలు వారి కోరికలు తీర్చుకోవడానికి వస్తుంటారు కాబట్టి ఇప్పటికైనా నాలుగో వారం ప్రజలకు కనీస వసతులు నీళ్లు మంచినీటి వసతి మూత్రశాలలు ఏర్పాటు చేయాలని వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ పుష్ప వనపర్తి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ అరవింద్ ఎస్సీ మోర్చా వనపర్తి పట్టణ అధ్యక్షుడు చాణిక్య మధు పాల్గొన్నారు

# ఘనంగా కృష్ణాష్టమి సంబరాలు

## -పీజ్ఏంజెల్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం.



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ** మరికల్ మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలైన పీస్ఏంజెల్, హై స్కూల్, మరికల్ ఎందు శనివారం కృష్ణాష్టమి ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు, గోపికల అలంకరణ మరియు శ్రీకృష్ణుని వేషాధరణ చక్కగా అలంకరించి జున్నుపాల ముంతలను చేతికి ఇచ్చి చక్కటి ప్రదర్శనలు చేయించారు. ఈ వేషధరణలో విద్యార్థులు చాలా చక్కగా ముస్తాబై ఆనందంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పీస్ ఏంజెల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ కే. మల్లేష్, డైరెక్టర్ తిరుపతయ్య, ప్రిన్సిపాల్ రఘు జీవన్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి సంబరాలు



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ** మరికల్ మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలైన పీస్ఏంజెల్, హై స్కూల్, నోబుల్ టాలెంట్, ప్రతిభ హై స్కూల్, శ్రీ భారతి హై స్కూల్, శ్రీవాణి విద్య మందిర్, రిషి హై స్కూల్, తదితర పాఠశాలల యందు శనివారం కృష్ణాష్టమి ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు, గోపికల అలంకరణ మరియు శ్రీకృష్ణుని వేషాధరణ చక్కగా అలంకరించి జున్నుపాల ముంతలను చేతికి చక్కటి ప్రదర్శనలు చేయించారు. ఈ వేషధరణలో విద్యార్థులు చాలా చక్కగా ముస్తాబై ఆనందంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క



**అక్షరవిజేత,జైనూర్** జైనూర్ మండలం కాశిపటేల్ గూడాకు చెందిన కొడప జంగు బాయి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందింది.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క వారి నివాసనికి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.అంతకుముందు జంగు బాయి పార్థీవ దేహానికి నివాళులర్పించి,వారి కుటుంభ సభ్యులను పరామర్శించి తన ప్రఘాడ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.జంగు బాయి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కొమరంభీం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు విశ్వనాథ్,మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరరావు,కొడప హన్ను,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లి భాష్యం స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి భాష్యం స్కూల్ నందు శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

శ్రీకృష్ణ గోపిక వేషధారులైన విద్యార్థిని విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి పేరయ్య నాయుడు మాట్లాడుతూ జంతువులపై దయ, ప్రకృతిపై ప్రేమ, తారతమ్యాలు లేని స్నేహం పరిపాలనా విలువలు, జీవతతత్వం వంటి వెలువైన విషయాలను శ్రీకృష్ణుని ద్వారా గ్రహించవచ్చని అన్నారు చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలి

**-నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**

**-కాలువల నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.**

**-బుద్ధారం, గణపసముద్రం రిజర్వాయర్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి.**

**-నీటిపారుదుల శాఖ అధికారుల ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**అక్షర విజేత వనపర్తి జిల్లా** నీటిపారుదల శాఖ అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నదాతలు ఏదైనా సమస్య తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ మేఘా రెడ్డి గారు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు శనివారం ఎమ్మెల్యే ఆ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం చేపట్టే, గతంలో చేపట్టిన కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు కర్నె తాండ లిఫ్ట్ కు సంబంధించి విద్యుత్ ఉపకేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు గణపురం మండలం మామిడిమడ గ్రామ నేరేడు చెరువు పనులను వేగవంతం చేయాలన్నారు మామిడి మాడ గ్రామానికి చూడాలన్నారు కెనాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్లు కాలువలు పై బ్రిడ్జి నిర్మాణాల ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాటు చేయలన్నారు డి8డి2 ,ఎం.ఎల్ 3, ఖాన్ చెరువు పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు రేవల్లి మండలం తలుపునూరు తాండ 6బ రెగ్యులేటర్ దగ్గర మరో రెగ్యులేటర్ నిర్మించి నీటిని విడుదల చేయాలని ఆయన సూచించారు పి జె పి పంటకాలను ప్రధాన కాలువలను ఎప్పటికప్పుడు పరిష్క పరచాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు కార్యక్రమంలో ఈ ఈ మధుసూదన్ డిసి లు, ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లి భాష్యం స్కూల్ నందు సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు



**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం దేవరపల్లి స్థానిక భాష్యం స్కూల్ నందు శనివారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.దేవరపల్లి పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ ఆదినారాయణ, సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ వి. శివనారాయణ విద్యార్థలకు సైబర్ నేరగాళ్ళు ఏవిధంగా మోసాలకు పాల్పడతారు, వాటి బారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ళ బారిన పడితే 1930 అనే టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో చాట్ చేయడం, ఫోటోలను, వ్యక్తిగత విషయాలను పంచుకోవడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెన్ గంగా ఒడ్డున మృతదేహం లభ్యం

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** సిర్పూర్ టి మండలం పారిగాం గ్రామానికి సమీపంలోని పెన్ గంగా నది ఒడ్డున శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. దీంతో స్థానికులు సిర్పూర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి వివరాలు సేకరిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రిపుల్స్ పాఠశాల విద్యార్థులకు కరాటేలో శిక్షణ



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం కందర్ పల్లి సమీపంలోని రిపుల్స్ లెర్నింగ్ క్యాంపస్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల స్వీయ రక్షణ కోసం గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారిణి ప్రతిభ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నీలం గోపయ్య మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో విద్యార్థిని విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలన్నారు. కరాటే లో నేషనల్,ఇంటర్నేషనల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన గోల్డ్ మెడల్స్ సాధించిన క్రీడాకారిని ప్రతిభ విద్యార్థులకు మెలకువలను నేర్పించరన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎరుకల కులస్తులకు ఇవ్వాలి

**- ఎరుకల జిల్లా కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు**



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** ఎన్నో సంవత్సరాలుగా ఎరుకల హక్కుల సమితి నేతృత్వంలో ఎరుకల ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తూ సాధించుకున్న కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎరుకలకులస్తులకు కేటాయించాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎరుకల కమిటీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకల తెగ కోసం ప్రజలు చేసిన సుదీర్ఘ కాల పోరాటాల ఫలితమే ప్రభుత్వం 14-03- 2024 సంవత్సరంలో జీవో ఎంఎస్ నెంబర్ 5 ద్వారా ప్రకటించిన ఏకలవ్య కో- ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని తాము ఆహ్వానిస్తున్నామని అదేవిధంగా కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వారు కోరారు. ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘంలో పనిచేసే నాయకత్వం అనేక త్యాగాలు చేశారన్నారు. ఎరుకల తెగ ప్రజలకు సామాజిక రాజకీయ చైతన్యాన్ని కల్పించాలన్నారు.

ఎరుకల తెగ ప్రజలకు విద్యా, ఉద్యోగ సంక్షేమ ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాలలో ఎరుకల జాతికి జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నాము అన్నారు. ఎరుకల జాతికి సంస్కృతిక రంగంలో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఏకలవ్యున్ని నాంచారమ్మల చరిత్రలను వెలుగులోకి తెచ్చిందన్నారు. ఎరుకల హక్కుల పోరాట సమితి 1997 ఆగస్టు 3 న ఏర్పడి నేటి వరకు 2024 ఆగస్టు 3 కు 27 సంవత్సరాలు పూర్తి కావస్తుందన్నారు. ఈ యొక్క 27 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో పూర్తిగా ఎరుకల ప్రజల హక్కుల సాధన కోసమే సంఘం పనిచేసిందన్నారు. 1998 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్లె పల్లెకు పాదయాత్రను 1000 కిలోమీటర్లు చేసి ఎరుకల జాతికి వెలకట్టలేని సామాజిక గౌరవాన్ని తీసుకురావడం జరిగినదన్నారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలో 1999 సంవత్సరం నుంచి ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వరంగల్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలో వేలాది మందితో జిల్లా సదస్సులు బహిరంగ సభలను నిర్వహించి ఎరుకల జాతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం జరిగినదన్నారు. ఎరుకల తెగ ప్రజల జీవనోపాధి వృత్తులను కాపాడుకోవడానికి నిరంతరం పోరాటం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎరుకల ప్రజలపై జరుగుతున్న అన్ని విధాల దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందన్నారు. 1999 సంవత్సరంలో దేశవాళీ పందులను ప్రభుత్వం చంపివేతకు వ్యతిరేకంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చి లక్షలాది మంది ప్రజల జీవనోపాధిని కాపాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వలుగుమాన ఆంజనేయులు ఎరుకల గద్వాల జిల్లా కమిటీ అధ్యక్షులు, సిలుమార్తు ఎల్లప్ప ఎరుకల జిల్లా ప్రధాన కార్యదర్శి,

వెలుగు మాన్ మణిగిల్ల ఎరుకల జిల్లా కమిటీ సభ్యులు సిలుమార్తు రామచంద్రయ్య, ఎరుకల అర్జున్, ఎరుకల మహిళా కమిటీ సభ్యురాలు సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ పై అవగాహన కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా తాసిల్దారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహసిల్దారులకు రెవెన్యూ రికవరీ యాక్ట్ స్పెషల్ సమ్మరీ రివిజన్ పై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాన్ని ఎవరైనా సకాలంలో చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ యాక్టు ద్వారా సదరు వ్యక్తి నుండి రికవరీ చేసే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంటుందన్నారు.

ఈ యాక్టివ్ ప్రకారం మొదటగా మొండిబకాయలు ఉన్న వ్యక్తికి ఫారం-%×% ద్వారా నోటీసు జారించేయడం జరుగుతుందని 15 రోజుల్లోగా ప్రభుత్వానికి కట్టాల్సిన మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఈ నోటీసు ద్వారా జారీ చేయడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ చెల్లించని పక్షంలో ఫారం - 2 జారీ చేసి నోటీసు అనంతరం సదరు వ్యక్తి చరాస్తిని జప్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. అయినప్పటికీ చెల్లించి తన చరాస్థిని తీసుకువెళ్ళని పక్షంలో ఫారం 3 జారీ చేసి చారాస్తిని వేలం వేసి ప్రభుత్వానికి రావాల్సిన మొత్తాన్ని రాబట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికవరీ యాక్టు అమలు చేసేటప్పుడు తగు రీతిలో పంచనామా చేయడం, నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. అనంతరం స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఎలక్టర్ల మార్పులు చేర్పులు కొత్త ఓటర్ల వివరాలు సేకరించాలని అదేవిధంగా రికార్డులు సరిగ్గా నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. 1-1-2008 కంటే ముందు జన్మించిన వారందరినీ కొత్త ఎలక్టర్ల జాబితాలో చేర్చేందుకు ఫారం 6 ఇచ్చేవిధంగా బిఎల్ఓ లకు సూచనలు ఇవ్వాలన్నారు.

స్పెషల్ సెమ్మరి డివిజన్లో కొత్త పోలింగ్ స్టేషన్లో ప్రతిపాదనలు రేషనల్జైజేషన్ ప్రతిపాదనలు చేయాలని తెలియజేశారు. మండల స్థాయిలో ప్రజాప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేసి స్పెషల్ సమ్మరీ రివిజన్ పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్, ఆర్డీవో పద్మావతి, తహఃసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ధరణిని భూమాతలో కొన్ని సవరణ చేయాలి

**-తెలంగాణ హక్కుల రికార్డు ముసాయిదా బిల్లును సవారించాలి.**

**-భూమాత చట్టం ద్వారా సాగులో ఉన్నవారు హక్కులు కోల్పోయారు.**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** తెలంగాణ హక్కుల రికార్డు ముసాయిదా బిల్లుపై అవగాహన, చర్చ, సూచనల జిల్లా సదస్సు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణిని భూమాతగా మారుస్తూ 20 సెక్షన్లతో చట్టాన్ని రూపొందించి ముసాయిధను విడుదల చేసి చర్చ పెట్టడం మంచి ప్రోగ్రామ్ అన్నారు. ఈ ముసాయిదలో గత ధరణిలో పాస్ పుస్తకాల చట్టం 1971 లోని సెక్షన్ 26న రద్దు చేశారు. దానివలన రెవెన్యూ రికార్డులలో భూ యజమాని లేదా పట్టేదారకు మాత్రమే పాస్ పుస్తకం ఇస్తారు. దానివల్ల పట్టేదారు లేకుండా దశాబ్దాల తరబడి సాగులో ఉన్నవారు వారు హక్కులు కోల్పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాత హక్కులను పునరుద్ధరిస్తామని ప్రకటించింది, కానీ, కాంగ్రెస్ ముసాయిదా చట్టంలో సాగుదారుల హక్కులు కల్పించలేదు, దీనివల్ల కౌదారులు చాలా నష్టం జరుగుతుంది, 2011 అధికృత రైతుల చట్టాన్ని పునరుద్ధరించాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి, పంట రుణాలు, పంటల బీమా, పకృతి వైపరీత్యాల నష్ట పరిహారం కల్పించాలన్నారు. కాస్తు కాలాని కొనసాగించాలన్నారు. సెక్షన్ 3 లోని అసైన్డ్ చేసిన భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. ఆర్ఓఆర్ జాబితాను గ్రామాల వారిగా తయారు చేయాలన్నారు.భూ సమస్యలు పరిష్కారం కావాలంటే భూమిని కొత్తగా సర్వే చేసి, కొత్త నెంబర్లు ఇవ్వాలన్నారు. సాదా బైనామ భూములను గతంలో దరఖాస్తులు పరిష్కరించి కొత్తవి కూడా పరిష్కరించాలన్నారు. తాసిల్దార్, ఆర్డీవోకు వ్యతిరేకంగా ఎవరైనా అప్పై చేయదలచుకున్నచో,మొదట జిల్లా కలెక్టర్ తదుపరి సీసీఎల్కు మాత్రమే అనేది సెక్షన్ 14 లో ఉంది, దీని సవరణ చేస్తూ జిల్లాలో ఒక నోడల్ అధికారిని, మండల స్థాయిలో ఒక నోడల్ అధికారాన్ని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ముసాయిదను ప్రతి గ్రామంలో గ్రామస్థాయి సదస్సులు పెట్టి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి ఒకలక్ష 18,000 రూపాయలు విరాళం

### -తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పట్లోళ్ల,బాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్, నీరజ రెడ్డి దంపతులు



**అక్షరా విజేత, తాండూరు:** తాండూర్ నియోజకవర్గం లోని బషీరాబాద్ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి శనివారం తాండూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పట్లోళ్ల, నీరజ బాల్ రెడ్డి, దంపతులు, హరి నివాసంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ సాయిల్ గౌడ్ కు ఒకలక్ష 18,000 వెల రూపాయలు, విరాళం అందజేశారు. ఈ సందర్భంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాయిల్ గౌడ్ పట్లోళ్ల, నీరజ బాల్ రెడ్డి, దంపతులకు పూలమాల,శాలువా కప్పి, కమిటీ అధ్యక్షులు సాయిల్ గౌడ్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు శ్రీ అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వడ్డే శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ, రేఖ పవన్ ఠాకుర్, మాజీవైస్ ఎంపీపీ,ఉల్గప్ప,మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్, మాజీ ఉపసర్పంచ్ ధన్సింగ్, శ్రీశైలం, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# షాక్ సర్క్యూట్ కిరాణం దగ్ధం

### -ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి పట్టణంలో కమాన్ చౌరస్తాలో శ్రీరామ ఆంజనేయ కిరాణం షాపు షాక్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన షాపును పరిశీలించి కిరాణం షాప్ ఓనర్ కృష్ణ దగ్గర నుండి అన్ని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. భారీ ఆస్తి నష్టం జరిగిందని కిరాణం షాప్ ఓనర్ ఎం కృష్ణ ఎమ్మెల్యే మేఘా రెడ్డికి తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే కిరాణం షాప్ ఓనర్ కృష్ణ కి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయలేని కాంగ్రెస్ అసమర్థత పాలన

### -బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు రుణమాఫీ కి సంబంధించి నిర్దిష్టమైన నియమావళి చిత్తశుద్ధి లేకపోవడంతో లక్షా, లక్ష యాభై వేలు, రెండు లక్షల రుణాలున్న రైతులు బ్యాంకుల, వ్యవసాయ అధికారులు చుట్టూ తిరుగుతున్నారని, రెండు లక్షల పైన అదనపు అమౌంటు బ్యాంకులో చెల్లిస్తే రెండు లక్షల రుణ మాఫీ జరుగుతుందని చెబుతున్నారని ఇది పూర్తిగా అబద్ధమని ఏ.ఓ లు మాత్రం రైతుల రేషన్ కార్డులు, లోన్ అకౌంట్, ఆధార్ కార్డులు అప్లికేషన్ల తీసుకొని సెప్టెంబర్ మొదటి వారం వరకు వేచి ఉండాలని చెబుతున్నారని మొత్తంగా చూస్తే ఇప్పటిదాకా 50% మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని తీవ్రంగా విమర్శిస్తూ భేషరతుగా రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసేదాకా బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పోరాడుతామని పేర్కొన్నారు.వనపర్తి మున్సిపాలిటీలో త్రాగునీరు, కరెంటు ,రోడ్ల విస్తరణ అధ్వాన స్థితిలో ఉందని ఏడు రోజులైనా త్రాగునీరు అందడం లేదని వర్షాకాలమే ఇలాగ ఉంటే వేసవి సంగతి దేవుడికేరుకని మున్సిపల్ కమిషనర్ ను సంప్రదిస్తుంటే ఆయన స్పందించడం లేదని అది మిషన్ భగీరథ సమస్య మా పరిధిలో లేదని తప్పించుకుంటున్నారని ఏఈలు డీఈ లకు ఫోన్ చేస్తే అటెండర్లు ఫోన్ ఎత్తుతున్నారని వనపర్తి లాంటి పెద్ద మున్సిపాలిటీకి ఇప్పుడున్న కమిషనర్ స్థాయి సరిపోదని మున్సిపాలిటీలో జరుగుతున్న సమస్యలపై ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు స్పందించి సక్రమంగా తాగునీరు, కరెంటు, రోడ్ల విస్తరణ పనులు జరిగేటట్లు చూడాలని హితవు పలికారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన డిసిసిబి ఛైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకొని వనపర్తి డిసిసిబి కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ కిరాయి కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. బిజెపి జాతీయ పార్టీ అధ్యక్షులు జేపీ. నడ్డా పిలుపు మేరకు బీజేపీ పార్టీ నియమావళి ప్రకారం ప్రతి మూడేళ్లకు ఒకసారి నిర్వహించే కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమం రేపు ఆదివారం జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదు ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి మండల,పట్టణ,జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలలు మనువాదులు కాదు-అంబేద్కర్ వాదులు



**అక్షరవిజేత,భీమవరం:** మాలలు మనువాదులు కాదని, అసలు సిసలైన అంబేద్కర్ వాదులు అని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి సభ్యులు తెలియజేసినారు. భీమవరం జేఏసీ కార్యాలయం వద్ద మాల యోదులు నల్లి రాజేష్, గంటి సుందర్ కుమార్, గుమ్మాపు సూర్య వరప్రసాద్, కాటం స్టాన్లీ తదితరులు మాట్లాడుతూ మాలలపై ఎమ్మార్పీయస్ నాయకులు మందా కృష్ణ మాదిగ విషం కక్కడం మానుకోవాలని, ఆయన జాతి కోసం ఆయన పోరాటం చేసుకోవాలి గానీ, మాలల జాతి కోసం ఆయన ఇష్టానుసారంగా మాట్లాడటం తగదని, మాలల సత్తా ఏంటో మేము చూపిస్తామని తదితర నాయకులు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి మధు, బిరుదుగడ్డ రమేష్ బాబు, తూలూరి ప్రశాంత్, బడుగు అశోక్, గుండే నగేష్, ఈది రవికుమార్, గాది రవి, బత్తుల కృష్ణ, దుండి అశోక్, పాముల నరసింహరావు, కుమ్మరపురి దుర్గ, బేతాళ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెండ్లికి పెద్దన్నయ్యై ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు.!

### జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో బలగారి యాదమ్మ నర్సింలు కూతురు వివాహానికి ప్రముఖ సంఘ సేవకుడు జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు చిన్న పిట్ల సత్యనారాయణ ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమ్మరి కృష్ణ శ్రీకాంత్ రెడ్డి బలగారి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**అక్షర విజేత పిట్లం** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మద్దెలచెరువు గ్రామంలోనీ ప్రాథమికోన్నత పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పని చేసి ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులు గోపాల్, శోభరానీ, కల్పన , మరియు లిబదిలీ పై వెళ్లిన సుకన్య, నిర్మల, హటీయ సింగ్, గార్లకు పాఠశాల సిబ్బంది మరియు గ్రామ పెద్దలు మరియు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం ఈ ఓ దేవిసింగ్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత గారు పాల్గొన్నారు. , పాఠశాల ప్రధానోపధ్యాయులు సుంఖ్య నాయక్ ఉపాధ్యాయులు మదూ సుధన్ అరుణ్ కుమార్, హన్మాండ్లు ,జ్యోతి లక్ష్మి, గ్రామ పెద్దలు ఏలూరి విఠల్ రెడ్డి ,నడిపి గంగరం, సాయికుమార్, సూరి, ఉపాసి రాజేందర్, బుర్రి విఠల్ శ్రీనివాసరెడ్డి ,తానాజీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు తది తరులు పాల్గొన్నారు.

# మూడు టిప్పర్ల ఇసుక పట్టివేత

**అక్షర విజేత పిట్లం** కామారెడ్డి జిల్లా పిట్లం మండల పరిధిలో తెల్లవారుజామున ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్లను పోలీసులు పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు పిట్లం ఎస్సై రాజు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా కృష్ణఅష్టమి సంబరాలు



**అక్షర విజేత, తాండూరు** తాండూర్ నియోజకవర్గంలో బషీరాబాద్ మండలంలో గొట్టిగ కాలన్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఘనంగా జన్మాష్టమి సంబరాలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంలో విద్యార్థిని. విద్యార్థులు. గోపికల అలంకరణ మరియు విద్యార్థులకు శ్రీకృష్ణుడు వేషాధారణలో చక్కగా అలంకరించి నృత్య ప్రదర్శనలతో మరియు కోలాటం వేయడం,జున్నుపాల ముంతలను కోలాటంతో, విద్యార్థులు ఉట్టిని కొడుతూ సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్, రాములు, ఉపాధ్యాయులు విఠలమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి గాథలు పై ప్రవచనం



**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైల దేవస్థానంధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా తొమ్మిది రోజులపాటు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ వారి దివ్య ప్రవచనాలను ఏర్పాటు చేసింది.'గణపతి గాథలు' అను అంశంపై ఏర్పాటు చేయబడ్డ ఈ ప్రవచనాలు శనివారం ప్రారంభిం చబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి జ్యోతిప్రజ్వలన చేయబడింది. తరువాత ప్రవాచకుల వారు తమ ప్రవచాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రం సాక్షాత్తు ఇలలో వెలసిన కైలాసమని అన్నారు. అటువంటి శ్రీశైల క్షేత్రంలో సాక్షిగణపతి, రత్నగర్భగణపతి దర్శనమివ్వడం అదృష్టమన్నారు.

# సావిత్రి బాయి పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## ఏఐవైఎస్ ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి



**అక్షర విజేత, మానకొండూరు:** తిమ్మాపూర్, ఇటీవల ఇబ్రహీం పట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ..ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా, స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసిం చడం సమానమైన హక్కు ఉంటుం దని, అందుకే అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలేని అలాంటి మహానియురాలు విగ్రహం పట్ల అమానుషంగా ప్రవర్తించి ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని మరి రానున్న రోజుల్లో మహనీయుల విగ్రహాల పట్ల ఇలాంటి సంఘటనలకు కారణమైనటువంటి వారిని కఠినంగా శిక్షిస్తే ఇలాంటి తప్పులు చేయకుండా ఉండగలుగుతారని అన్నారు.

# పెబ్బేరు మునిసిపాలిటీలో పడకేసిన పారిశుధ్యం



**అక్షరవిజేత,పెబ్బేరు:** పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డులలో పారిశుధ్యం లోపించిందని వార్డ్ ప్రజలు వాపోతున్నారు. మునిసిపాలిటీ పరిధిలోని 6 వ వార్డులో వర్షాకాలం ప్రారంభము నుండి సమస్యలకు నిలయంగా మారిందని కాలనీవాసులు తమ గోడును విన్నవించుకుంటున్నారు. ప్రభుత్వం పారిశుద్ధ్య పై స్వచ్ఛదనం పచ్చదనం,డ్రైడే ఫ్రైడే లాంటి కార్యక్రమాలతో ముందుకెళ్తుంటే,కింది స్థాయి సింబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోతున్నారు. మునిసిపాలిటీ ప్రజలు ఏదోఒక పనిపై కార్యాలయానికి వెళ్తే ఆ పనిని ఇంటి పన్ను కట్టేవరకు పూర్తి చేయరని విమర్శిస్తూ,అధికారులు పన్ను వసూళ్లపై పెట్టిన శ్రద్ధ సమస్యలపై కూడా పెట్టాలని కోరుతున్నారు.మరి కార్యాలయంలో ఒక వార్డుకు స్పెషల్ ఆఫీసర్,కౌన్సిలర్ ఉన్నప్పటికి సమస్యలను ప్రజలు ఎదుర్కొంటునే ఉంటున్నారన్నారు.కావున ఇప్పటికైన మునిసిపాలిటీ అధికారులు,ప్రజాప్రతినిధులు వర్షా కాలం దృష్టిలో ఉంచుకొని వార్డ్ లలో పర్యటించి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

## -నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు -జాయింట్ కలెక్టర్ హెచ్చరిక



**అక్షర విజేత /బుట్టాయిగూడెం.** బుట్టాయిగూడెం మండలం లోని బూసరాజు పల్లి గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను శనివారం జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జ్ ఐటిడిఏ పిఓ ధాత్రి రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థులను కలసి వారికి అందుతున్న వైద్య సదుపాయాలను గురించి ఆరా తీశారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించాలని , సక్రమంగా మందులు అందించాలని ఆమె తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఉంచి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు . జ్వరాల బారిన పడిన విద్యార్థులకు వేడి నీరు అందించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న భోజనశాలను సందర్శించి కూరగాయల నాణ్యతను పరిశీలించారు. కూరగాయలు ఒకేసారి కాకుండా రోజువారీగా తీసుకురావాలని , అప్పుడే అవి తాజాగా ఉంటాయని అభిప్రాయ పడ్డారు. ఆహార పదార్థాలను పరిశీలించారు. పాఠశాల చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని , వర్షపు నీరు నిల్వ లేకుండా గుంతలు పూడ్చాలని అన్నారు. విద్యార్థుల తరగతులకు వెళ్లి విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టికను మరియు స్టాక్ పట్టికను పరిశీలించారు. ఈ తనిఖీలలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మరియు ఏ పీ ఓ వివిఎస్ నాయుడు , ఇంచార్జ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సురేష్ , డిప్యూటీ డి వై ఇ ఓ, బుట్టాయిగూడెం ఇంచార్జ్ తహసిల్దార్ రమేష్ , ఏ టి డబ్ల్యూ ఓ శ్రీవిద్య పాల్గొన్నారు.

# బదిలీలపై వెళ్లిన ఆర్థోపెడిక్ ప్రొఫెసర్లకు ఘన సన్మానం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి బదిలీలపై వెళ్లిన ఆర్థోపెడిక్ ప్రొఫెసర్లకు శనివారం ఆసుపత్రిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమ రాజ్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డా.నాగేశ్వరరావు, డా.?పి ఎల్ శ్రీనివాస్ ల సేవలు మరువలేనివన్నారు. వారిద్దరూ ఎంతో సమన్వయంతో సహకారంతో విధులను నిర్వహించే వారని, వారి నుంచి మనం ఎంతో నేర్చుకోవాలన్నారు. వీరిద్దరి హయాంలో ఎన్నో శస్త్ర చికిత్స లను నిర్వహించారని వాటిలో ముఖ్యంగా ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం రోజున పేద గ్రామ రోగులకు ఒకే రోజులో 10 మోకాలు కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు చేశారన్నారు. ఇప్పటివరకు 300 కి పైగా మోకాలు కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు చేయబడ్డాయని, 100 కంటే ఎక్కువ వెన్నెముక స్థిరీకరణ శస్త్రచికిత్సల, 100 కంటే ఎక్కువ ఇలిజారోవ్ కేసులు, 50కి పైగా పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జరీలు చేయడం జరిగిందని కొనియాడారు. అనంతరం వారిని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం డా.నాగేశ్వరరావు , పి ఎల్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ నిజామాబాద్ ఆసుపత్రి తో ఉన్న అనుబంధం మరువలేనిదని ఇక్కడ సిబ్బంది చాలా సహకరించారని వారందరికీ ముఖ్యంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు





**అక్షర విజేత సిద్దిపేట** రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి, వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని 28 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 64 నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై నిన్న సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 64 నమోదు చేయడం జరిగింది, మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాల 28 కేసులు నమోదు చేయడం జరిగింది.

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా లాడ్జిలలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, మురళి, మరియు సంబంధిత ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'హైడ్రా' కూల్చివేతలపై స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి



**అక్షర విజేత హైదరాబాద్** హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం స్పందించారు. హైదరాబాద్ అంటే లేక్స్, రాక్స్‌కు నెలవని.. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారని గుర్తు చేశారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురవకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని తెలిపారు. హైడ్రాను ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.

బఫర్ జోన్‌లో కాదు.. నేరుగా చెరువులోనే నిర్మాణాలు చేపట్టారని.. వాటిని కూల్చేస్తున్నారని భట్టి విక్రమార్క స్పష్టత ఇచ్చారు. శాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత పదేళ్లలో చెరువులు ఎంత మేరకు ఆక్రమణకు గురయ్యాయని తెలుసుకుంటున్నామన్నారు. రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడుతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తేల్చి చెప్పారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అన్నారు.

# ఉద్యోగి జీవితంలో బదిలీలు సర్వసాధారణం

**-ఇతర జిల్లాలకు వెళ్లిన అధికారులను సన్మానించిన జిల్లా కలెక్టర్ శశాంక,అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: ప్రభుత్వ ఉద్యోగికి తన సర్వీసులో బదిలీ అనేది ఉంటుందని,తప్పదని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.ఇటీవల బదిలీ పై రంగారెడ్డి జిల్లా నుండి ఇతర జిల్లాలకు వెళ్ళిన జిల్లా అధికారులకు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ శశాంక,అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్,డిఆర్ఓలతో కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,, రంగారెడ్డి జిల్లా నుండి ఇటీవల బదిలీ పై ఏడుగురు జిల్లా అధికారులు ఇతర జిల్లాలకు వెళ్ళడం జరిగిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తన సర్వీసులో బదిలీ అనేది ఉంటుందని,తప్పదన్నారు.ఒకచోట పని చేసినప్పుడు అక్కడి వాతావరణంతో, ప్రజలతో మమేకం అవుతామని అన్నారు.మీరంతా రంగారెడ్డి జిల్లాతో ఉన్న మంచి జ్ఞాపకాలతో వెళుతున్నారని, ఎన్నికల సమయంలో, ప్రముఖుల పర్యటనలో జిల్లా యంత్రాంగానికి మీరు, సిబ్బంది సహకారం అందించడం వలన ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని అన్నారు.అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ,,, జిల్లా నుండి బదిలీ పై వెళ్ళిన అధికారులు ఈ జిల్లాలో పని చేసిన విధంగా బదిలీ పై వెళ్ళిన చోట కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. బదిలీపై జిల్లాకు వచ్చిన అధికారులకు ఈ సందర్భంగా స్వాగతం పలికారు..జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీతతో కలిసి బదిలీ పై వెళ్ళిన అధికారులైన వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి నీరజ గాంధీ,డీసీసీఓ ధాత్రి దేవి, జిల్లా పౌర సంబంధాల అధికారి పద్మశ్రీ, సివిల్ సప్లయ్ డిఎమ్ఓ విజయలక్ష్మి లకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ సంగీత,ఏఓ సునీల్, ఆర్డీఓలు సూరజ్ కుమార్,అనంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి, వేణు మాధవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి పిడి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, వ్యవసాయ శాఖ అధికారి నర్సింహ రావు,ఉద్యానవన శాఖ భాగ్యలక్ష్మి, డీసీసీఓ సుధాకర్,ఎస్.సి కార్పొరేషన్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మజా రమణ,జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ రాథోడ్,ఎన్.ఐ.సి అధికారి స్వర్ణలత, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసును చేదించిన పోలీసులు

**-పోలీసుల కళ్లుగప్పేందుకు కన్నింగ్ ప్లాన్...**

**-60.420 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.**

**-సుమారుగా రూ.12 లక్షలు ఉంటుందని అంచనా.**

**-పోలీసుల అదుపులో ముగ్గురు,పరారిలో మరో ముగ్గురు నిందితులు.**

**-వివరాలు వెల్లడించిన యాచారం పోలీసులు.**

అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో : తెలుగు రాష్ట్రాలలో గంజాయి అక్రమ రవాణా మాత్రం గుట్టుగా సాగిపోతోంది.పోలీసులు ఎంతగా నిఘాపెట్టినా,దుండగులు మాత్రం సరుకును చేర్చాల్సిన ప్రదేశానికి చేరుస్తున్నారు. చెక్ట్ పోస్టుల వద్ద నిఘాను సైతం బురిడీ కొట్టిస్తూ అనుకున్న ప్రదేశానికి సరుకును తరలిస్తున్నాయి. అయితే ఈ మధ్య కాలంలో నిఘాను మరింత పెంచిన పోలీసులు.. గంజాయి అక్రమ సరఫరా మీద ఉక్కుపాదం మోపుతున్నారు. నిఘావర్గాల ద్వారా సమాచారం అందుకుంటూ గంజాయిని ఎక్కడికక్కడ సీజ్ చేస్తున్నారు.ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో యాచారం పోలీసులు రాచకొండ కమిషనరేట్ లో అంతరాష్ట్ర ముఠా సరఫరా చేస్తున్న 60.420 కేజీలకు పైగా గంజాయి పట్టుబడటం కలకలం రేపుతుంది.యాచారం మండలం పోలీసులు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం... వ్యవసాయ పనుల ద్వారా వచ్చే సంపాదన కుటుంబ అవసరాలకు సరిపోక, అమాయక పేదలకు తక్కువ మొత్తంలో గంజాయి విక్రయించి సులువుగా డబ్బు సంపాదనే లక్ష్యంగా మారి కొంతమందితో పరిచయం పెంచుకొని, వారి ద్వారా బెంగళూరులో నివాసం ఉంటూ గంజాయి అమ్మకంపై దృష్టిపెట్టాడు గిరీష్..ఇందులో భాగంగానే కొంతమంది స్నేహితులతో గంజాయి అమ్మకానికి అలవాటు చేసి, తన పని తను చేసుకుంటూ పోతూన్నాడు.ఈ క్రమంలోనే గురువారం సాయంత్రం సుమారు 5గంటల 39 నిమిషాల సమయంలో వాహనాలను తనిఖీ చేసే క్రమంలో బ్రీజా కారును కూడా తనిఖీ చేయగా,అందులో సుమారు 12 లక్షల విలువ చేసే 60.420 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు..



స్వాధీనం చేసుకున్న వివరాలు.

వాహనాలు తనిఖీలు చేసే క్రమంలో గంజాయితో పాటు పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు.. ఒక బ్రీజా కారు,రెండు మొబైల్ ఫోన్స్(రెడ్మి, రియల్ మీ), వీటి విలువ సుమారు రూ. 12 లక్షలు ఉన్నట్లు మీడియాకు తెలిపారు.

నిందితుల వివరాలు..

గంజాయిని తరలించడానికి కారణమైన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి... ఏ-1గా కొర్ర బాబురావు,అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,ఏ-2,బూరుండి కామేశ్వరరావు(33),ఏ-3 షేక్ మస్తాన్ వలీ, గోపాలపట్నం విశాఖపట్నం జిల్లా( పరారీలో ఉన్నారు ), ఏ -4, దుద్దు మల్లేశ్వరరావు,ఏ -5,శ్రీనివాస్ నాయుడు, ఏ-6, గిరీష్ బెంగళూరు,ముగ్గురు పోలీసుల అదుపులో ఉండగా,మరో ముగ్గురు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు...

# త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు నీళ్ల సౌకర్యం కల్పించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్

అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎర్రమను కుచ ఫస్ట్1 వార్డ్ లో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జనాలు ఎల్లారెడ్డి

ఎమ్మెల్యే మదన్ మోహన్ ఒకసారి ఆలోచించాలి అదేవిధంగా ప్రజలపై బలకున్న సమస్యలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే తెలియజేస్తున్నాము గత 15 సంవత్సరాల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఎల్లారెడ్డికి ఏం చేశారన్నది లేదు కనీసం ఇప్పుడైనా ఎమ్మెల్యే మదన్ మోహన్ నీళ్ల సౌకర్యం ఎర్రమన్ను కుచ ఒకటో వార్డు ప్రజలకి నీళ్ల సమస్య మరుగుదొడ్ల సమస్య డబల్ బెడ్ రూమ్ లో సమస్య అదేవిధంగా కాళీ స్థలం ఉన్న వాళ్లకి ఇల్లు కట్టేయడానికి అదేవిధంగా గల్లీలో ఉన్నటువంటి పాత మోర్లు కొత్తగా వెయ్యాలని కోరుకుంటున్నాము



రేషన్ కార్డులు లేక కొంతమంది ప్రజలకు కరెంట్ బిల్లులు కట్టడం జరుగుతుంది కొంతమందికి జీరో బిల్లు వస్తుంది మరి జీరో బిల్లు రాని వాళ్లకి వెంటనే ప్రజా పాలన సక్సెస్ చేసి వచ్చే వాళ్లకు జీరో బిల్లు రావడానికి ప్రయత్నించాలని పేద ప్రజలపై ఎమ్మెల్యే వెంటనే ఎల్లారెడ్డి నియోజకవర్గ బస్టాండ్ పనులు కూడా పూర్తిచేయాలని కోరుకుంటున్నాము అదే కాకుండా జనాలు రోళ్ళపైనే ఉండి గంటలకొద్దీ బస్సు వచ్చే వరదాకా నిలబడుతున్నారు ఈ అన్నిటిపై ఎమ్మెల్యే మనసుపెట్టి ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా సాయం చేయగలరని కోరుకుంటున్నాము ఎల్లారెడ్డి లో చూసినట్లయితే మిషన్ భగీరథ నీళ్లు రావడం చాలా బాధాకరం ఒకసారి నీళ్ల ప్రాబ్లం తీర్చేలా అది కూడా చేపట్టాలని భారతీయ జనతా పార్టీ కోరుకుంటుంది టౌన్ ప్రెసిడెంట్ అల్లం పండరి కోరారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్

# పశువులు గడ్డి మందు పిచికారి చేసిన మేతను తిని అస్వశ్యతకు గురయ్యాయి మృతి చెందిన ఘటన



అక్షర విజేత, తాండూరు తాండూర్ మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆనంద్ రైతు తన వద్ద ఉన్న రెండు ఎద్దులు.ఒక ఆవు ఉన్నాయి. ప్రతిరోజు మాదిరిగా ఎద్దులు ఆవులను తీసుకొని పశువుల మేతకు వెళ్ళాడు. అదే గ్రామానికి చెందిన పెద్ద నరసింహులు పొలంలో గడ్డి మందు పిచికారి చేసిన గడ్డి మేతను తిని అస్వశ్యతకు గురయ్యాయి. మృతి చెందాయి.

రైతు ఆనంద్ కరణ్ కోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్సై విట్టల్ రెడ్డి, వీరేరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి విచారణ చేశారు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన బిజెపి నేత రాణా ప్రతాప్ రెడ్డి



అక్షర విజేత నర్సంపేట/ నర్సంపేట పట్టణ 16వ వార్డు నిరుపేద కుటుంబానికి చెందిన కీర్తిశేషులు ఆగారపు సాయిలు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసి నర్సంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వారి మృతి పట్ల సంతాపం తెలిపి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 7,500/ రూపాయల ఆర్థిక సహాయం అందించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు,గూడూరు సందీప్, సీనియర్ నాయకులు పృధ్వీ, చిలుక కుమార్,పోనుగొంటి రవీంద్ర చారి,మునిగే యాకుబ్ ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, సామల ప్రవీణ్, అన్వేష్,శ్యామ్,మాస్ స్వామి,పొన్నాల ప్రకాష్ నర్సంపేట పట్టణ బీజేపీ ముఖ్య నాయకులు తదితరులు..పాల్గొన్నారు

# 28 నుండి 30 వరకు క్రీడ జోనల్ లెవెల్ టోర్నమెంట్ సెలక్షన్స్



అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలో 68వ ఎస్ జి ఎఫ్ షామీర్ పేట జోనల్ లెవెల్ టోర్నమెంట్ సెలక్షన్స్ (షామీర్ పేట), (ఎంసిపల్లి మండలాలు) ఈనెల 28:08:2024నుండి 30:08:2024 వరకు నిర్వహిం చబడును. వాలీబాల్ కోకో, కబడ్డీ క్రీడలు నిర్వహిం చబడును. 28:08:2024 వాలీబాల్, 29:08:2024 ఖో ఖో, 30:08:2024 కబడ్డీ పైన తెలిపిన తేదీలలో రోజుకు ఒక క్రీడను నిర్వహించబడును. ఈ క్రీడలలో అండర్ 14 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ అండర్ 17ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ పాల్గొంటారు. అండర్ 14ఇయర్స్ 01:01:2011 తర్వాత జన్మించిన వాళ్లు ఆరో తరగతి పైవాళ్లు అర్హులు అండర్ 17 ఇయర్స్ 01:01:2008 తర్వాత జన్మించిన వాళ్లు ఆరవ తరగతి పై వాళ్లు అర్హులు ఒక ఏజ్ కేటగిరీలో ఆడిన వాళ్ళు ఇంకో ఏజ్ కేటగిరీలో ఆడకూడదని అన్నారు. ఈ క్రీడలలో పాల్గొను క్రీడాకారుని, క్రీడాకారులు స్కూల్ బోనఫైడ్ తో పాటు ఆధార్ కార్డ్ తప్పనిసరిగా సబ్మిట్ చేయవలెను. ఈ క్రీడలలో పాల్గొనే జట్ల వివరాలు 27:08:2024 ఉదయం 10 గంటల లోపు జడ్పీహెచ్ఎస్ తుంకుంటలో జోనల్ సెక్రెటరీ సత్తి రెడ్డికి సమర్పించగలరు. అదే రోజు ఉదయం 11 గంటలకి డ్రాస్ తీయబడుతుంది. ఇతర వివరాల కొరకు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు 9490148731, 9246190425 క్రీడలు నిర్వహించే స్థలం "జైన్ హెరిటేజ్ కేంబ్రిడ్జ్ స్కూల్ "(మజీద్ పూర్ ఎక్స్ రోడ్ రాజీవ్ రహదారి ప్రక్కన) నిర్వహించబడును అని జోనల్ సెక్రెటరీ గుర్రం సత్తిరెడ్డి కోరారు.

# నరసింహుల పేట మండల కేంద్రంలో రుణమాఫీ పై కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



అక్షర విజేత, నరసింహుల పేట : నరసింహుల పేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మహబూబా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన రైతు రుణమాఫీ పై రుణమాఫీ రనీ రైతులు దిగులు చెందుద్దని గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ధరణి లో లోటుపాట్ల వలన కొన్ని టెక్నిక్ సమస్యల వల్ల కొంతమందికి రుణమాఫీ రాలేదు ఈ విషయాన్ని కప్పిబుచ్చి బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు ఈ విషయాన్ని రైతులు గమనించాలని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వస్తుందని భరోసా ఇచ్చారు స్థానికంగా జరిగిన ఈ సమావేశంలో నరసింహుల పేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్, కాంగ్రెసబ్లాక్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, సీతారాం నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దాస్రు నాయక్ , అశోక్ రెడ్డి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

# గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలి

**- గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**



అక్షర విజేత, దేవరపల్లి, : గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటీ వెంకటరాజు అన్నారు దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ కేవీకే దుర్గారావు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటీ వెంకటరాజు మాట్లాడుతూ మండలంలో పారిశుధ్యం నిర్వహణ అధ్వానంగా ఉందని తమ దృష్టికి వచ్చిందని అధికారులు పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్ప ఉన్నారు. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నది వారు సమస్యలను పరిష్కరించడానికి తప్ప వేరేగా కాదని. మండలంలోని అభివృద్ధి పనులకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి అన్నారు. దేవరపల్లి ఎంపీపీ గ్రామంలో విద్యుత్ సమస్యలు గత మూడు సంవత్సరాలుగా ఉన్న సంబంధిత ఉన్నత అధికారులు పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యను శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఏ విధంగా మండలంలో గ్రామాల అభివృద్ధికి, రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వ లక్ష్యమని దానికి విరుద్ధంగా ఎవరు పని చేసినా చర్యలు తప్పు అన్నారు వివిధ శాఖల పనితీరు పై ఎమ్మెల్యే మద్దిపాటీ వెంకటరాజు సమీక్షించారు కార్యక్రమంలో ఎంపీడీవో పి ప్రభాకర్ రావు, తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి, జడ్పిటిసి పి స్వర్ణలత, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, సర్పంచ్ కె వీర కుమారి, మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# ధరణి చట్టం లోని సమస్యలకు పరిష్కారం క్రొత్త చట్టం

**-ప్రతి ఇంచు భూముకి నూతన చట్టం,ప్రతి కమతానికి భూదార్ కార్డు**

**-డ్రాఫ్టింగ్ కమిటీ మెంబెర్ సునీల్**



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంచు భూమికి రికార్డు నూతన చట్టం వల్ల వస్తుందని, ధరణి లోని లోపాలను సరి చేస్తూ తెలంగాణ లో వ్యవసాయ, వ్యవసాయేతరా భూములకు నూతన చట్టం ద్వారా రికార్డులను సరి చేస్తూ ప్రభుత్వం భూధార్ కార్డు ఇస్తుందని ముసయిదా బిల్లు 2024 డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులు సునీల్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నూతన ముసయిదా బిల్లు పై ఏర్పాటు చేసిన అవగాహనా- చర్చ - సూచనలు, సలహాలు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఆర్ ఓ ఆర్ 2020 ధరణి చట్టం లోని లోటు పాట్లను పరిష్కరిస్తూ కొత్త చట్టాన్ని రూపొందించడం జరిగిందని, 21 రోజుల పాటు చట్టం పై ప్రజల వద్దకు వెళ్లి వివరించి సూచనలు, సలహాలు స్వీకరించి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేస్తుందని ఆయన తెలిపారు. గతం లో నాలుగు గోడల మధ్యన చట్టాలు వచ్చేవని కానీ ఇప్పటి ప్రభుత్వం ప్రజల మధ్యన చర్చ పెట్టి నూతన ఆర్ ఓ ఆర్ ముసయిదా చట్టం పై ప్రజలకు వివరించి చట్టాన్ని తయారు చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో ఐదవ నూతన ఆర్ ఓ ఆర్ చట్టం ప్రభుత్వం తీసుకవస్తుందని, ధరణి లోని లోపాలను, సాఫ్ట్వేర్ సమస్య లను అధికారులకు ఇబ్బంది కలిగేదని వాటిని అధిగామించేందుకు రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం నూతన ముసయిదా తీర్మానం తీసుకరావడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి కమతానికి భూధార్ కార్డు నెంబర్ ఉంటుందని అందులోనే అన్ని రకాలుగా నక్ష ఇతర వివరాలు పొందు పరచి వుంటాయని ఆయన సదస్సు లో పాల్గొన్న వారికీ వివరించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింగా రావు, శ్రీనివాసులు రావు, ఆర్.డి.ఓ రామ్ చందర్ , ఎ.ఓ వీర బద్రప్ప, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, ప్రజా ప్రతి నిదులు సుభాన్, తహసిల్దార్లు జిల్లా అధికారులు, సీనియర్ సిటిజన్లు, మేధావులు, రైతు సంఘాల సభ్యులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రిటైర్డ్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మిరీస్ సెంట్రల్ స్కూల్ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు







అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో : మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలో తుర్కపల్లిలోని సెయింట్ మెరిస్ సెంట్రల్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు శనివారం శ్రీకృష్ణ, గోపిక వేషధారణతో పాల్గొన్నారు. ఉపాధ్యాయనిలు విద్యార్థుతో ఉట్టి కొట్టే కార్యక్రమం జరిపించారు. శ్రీ కృష్ణుడు మనకు భోధించిన భగవద్గీత యొక్క గొప్పతనాన్ని వారికి తెలియజేసి శ్రీ కృష్ణుని జీవితం నుండి నేర్చు కోవలసిన మంచిని వారికి తెలియ జేసారు. శ్రీకృష్ణ వేషధారణలో విద్యార్థులు ముద్దుగా అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎల్లు వరప్రసాద్ రెడ్డి స్కూల్ ఇన్ చార్జ్ గ్రేస్ రెడ్డి, పి.సియో పాల్గొన్నారు. ఇతర ఉపాధ్యాయినిలు కలిసి ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్రను సన్మానించిన గ్రామస్థులు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: గోరికొత్తపల్లి మండలంలోని కొనరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ని ఘనంగా సన్మానించిన నూతన గ్రామ పంచాయతీ కొత్తపల్లి (కె) గ్రామస్థులు... ఈ కార్యక్రమంలో గండ్ర మాట్లాడుతూ...

రేగొండ మండలం భూపాలపల్లి నియోజకవర్గంలోనే పెద్దది.

పరిపాలన సౌలభ్యం కొరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి రేగొండ మండలాన్ని రెండు మండలాలుగా విభజించి, గోరికొత్తపల్లి మండలం ఏర్పాటు చేసి ప్రజలకు చేరువలో పరిపాలన అందించడం జరిగింది.అదే విధముగా కోనరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి (కె) గ్రామాన్ని మాకు గ్రామ పంచాయతీ కావాలని ఎవరూ అడగకుండానే నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రజలే నా కుటుంబ సభ్యులుగా శుభ,అశుభ కార్యాలలో అండగా తోడుగా ఉంటూ, ప్రజల సమస్యలను భూపాలపల్లి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలోనే అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించడం జరిగింది.ప్రజలు మమల్ని మరిచిపోయిన మేము మాత్రం నిరంతరం మీ కష్ట నష్టాల్లో అండగా ఉంటామని అన్నారు...చేసిన అభివృద్ధి సంక్షేమంలో భాగంగా కొత్తపల్లి (కె) గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీ చేసినందుకు గుర్తుపెట్టుకుని మరీ నాకు సన్మానం చేయడం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది అని అన్నారు...ప్రజాప్రతినిధులు ప్రజల నుండి కోరేది ఒక్కటే చేసిన మంచి పనులకు తగిన గుర్తింపు ఇవ్వడం.

ఈ కార్యక్రమంలో గోరి కొత్తపల్లి మరియు కొత్తపల్లి (కె) నాయకులు బి అర్ ఎస్,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మట్టి గణేష్ విగ్రహాలను తయారు చేద్దాం



అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) "మనం మట్టి గణేష్ విగ్రహాలను తయారు చేద్దాం, ఇంట్లో, మన వీధిలో మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి పూజ చేద్దాం" అనే అంశంతో మట్టి గణేష్ విగ్రహాలపై టీజీపీసీబీ ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా విజ్ఞప్తి. పూజలో ఉపయోగించే పువ్వులు, మూలికలను కంపోస్ట్ చేయాలని, మట్టిలో కలవని పదార్థాలను స్వచ్ఛమైన నీటి వనరులలో ముంచవద్దని ప్రజలను ఈ సందర్భంగా కోరుతున్నాం.

2024 సంవత్సరపు గణేష్ చవితికి సంబంధించి మట్టి గణేష్ విగ్రహాల ప్రచారం కోసం టిజిపిసిబి చేసే అనేక పర్యావరణ చైతన్య కార్యక్రమాలలో భాగంగా ఈ వర్క్ షాప్ రోజు నిర్వహించారు. జిల్లాలో 2000 మట్టి విగ్రహాలు పంపిణీ చేయబోతున్నారు. డాక్టర్ డబ్యు జి ప్రసన్న కుమార్ సీనియర్ సోషల్ సైంటిస్ట్ తెలిపారు.

# ఆర్ఓఆర్ 2024 చట్టం బిల్లుపై అవగాహన సదస్సు

**-హాజరైన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,ధరణి ఛైర్మన్ కొందండ రెడ్డి.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ప్రస్తుత 2020 రెవెన్యూ (ఆర్ ఓ ఆర్) చట్టం వల్ల కలిగే ఇబ్బందులను తొలగించి రైతులకు ఉపయోగకరమైన చట్టాన్ని తీసుకొచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ 2024 చట్టం బిల్లుపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ తో కలిసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ధరణి ఛైర్మన్ కొందండ రెడ్డి,ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, బార్ అసోసియేషన్ మెంబర్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,,,రైతులకు ఇంకా మెరుగైన భూ రికార్డుల విధానాన్ని తీసుకువచ్చేందుకు 2020 చట్టం స్థానంలో 2024 చట్టం తెచ్చే క్రమంలో భాగంగా మీ నుండి, రైతుల నుండి క్షేత్ర స్థాయిలో సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతున్నదని అందుకే బహిరంగ చర్చను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశం ప్రారంభం ముందు చెవెళ్ళ ఆర్డీఓ సాయిరాం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ప్రతిపాదిత రైట్స్ ఆఫ్ రికార్డ్ (ఆర్ ఓ ఆర్ )చట్టంపై, 20 సెక్షన్లపై సమావేశానికి హాజరైన వారందరికీ వివరించారు.అంతేకాక 2020 ఆర్వోఆర్ చట్టం, 2024 ప్రతిపాదిత చట్టాల లోని తేడాలను సైతం వివరించారు.అనంతరం ధరణి ఛైర్మన్ కొందండ రెడ్డి మాట్లాడుతూ,,, రైతుకు కలిగే ఇబ్బందులను పరిష్కరించే అవకాశం చట్టంలో ఉండాలని, అలాగే తప్పులు సవరించే అవకాశం చట్టం కల్పించాలని,2020 లో ఏర్పాటు చేసిన చట్టంలో అప్పీళ్లకు అవకాశం లేదని ,కొత్త చట్టంలో వాటికి స్థానం కల్పించడం జరుగుతున్నదని,ఎక్కడైనా పొరపాటు జరిగితే సవరించే అవకాశం సైతం నూతన ప్రతిపాదిత చట్టంలో ఉందని, రానున్న అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలలో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టి అమలులోకి తీసుకొచ్చేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు.ప్రస్తుతం వేల సంఖ్యలో బోగస్ పాస్ పుస్తకాలు ఉన్నాయని ,పాసు పుస్తకాలు ఉన్నవాళ్లకి భూములు లేవని ,ఇలాంటివన్ని తొలగించి పారదర్శక చట్టాన్ని తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాంగా నూతన రెవెన్యూ చట్టంపై మన జిల్లా వ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించి కొత్త చట్టం తెచ్చేందుకు కృషి చేయడం జరుగుతున్నదని, కొత్త చట్టం పట్ల చాలామంది అభినందిస్తున్నారని, మార్పులు ,చేర్పులు సూచిస్తున్నారని తెలిపారు.ఈ చర్చా వేదిక లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రస్తుత చట్టంలో ఇబ్బందులను సులభంగా పరిష్కరించే పరిష్కారం కొత్త చట్టం ద్వారా అమలవుతుందన్న నమ్మకం తనకుందని ,రైతులకు ఇబ్బందులు లేనప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ఇది ప్రజా పాలన, అన్ని పార్టీల యొక్క అభిప్రాయాలు తీసుకోవాలన్నారు.భవిష్యత్తులో ఏలాంటి ఆటంకం రాకుండా పెద్దలతో సూచనలు తీసుకున్నామన్నారు.గ్రామ,మండల స్థాయిలో రైతు పక్షాన ఉండి రైతులు,ప్రజా ప్రతినిధిలు,సంఘాల నాయకులు కలిసి చేసినవే అన్నారు. ధరణిలో మార్పులు తెవాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అనుకూలమైన చట్టాలను తెస్తుందన్నారు. ఈ ముసాయిద బిల్లు రైతులకు ఒక మంచి భవిష్యత్తును ఇవ్వబోతుందని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ ఓ సంగీత, ఆర్డీఓలు సాయిరాం,అనంతరెడ్డి,వెంకట్ రెడ్డి,వెంకట మాదవ రావు,ఎమ్మార్వోలు,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు..

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com